సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 19, జనవరి 2025 8 పేజీలు

# అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

- కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా
- విమానాశ్రయం, కార్పొరేషన్ కల సాకారం కాబోతోంది
- క్రీడాభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే







## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పరిస్థితి

# అగమ్య గోచరం

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో అర్హులైన ఇండ్లు లేని పేద ప్రజల కోసం గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేదెన్నడో అర్ధంకాక పేదలు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలను ఆకట్టుకునేందుకు ఆనాటి ప్రభుత్వం హడావుడిగా ఇండ్లు లేని అర్హులైన పేద ప్రజలను ఎంపిక చేశారే తప్ప సదరు ఇండ్ల నిర్మాణాలు నేటికీ పూర్తి కాకపోవడంతో లబ్ది దారుల్లో అయోమయ స్థితి నెలకొంది. ఈ విషయం పై లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ లకు, మున్సిపాలిటీ పాలక మండలి సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వాలకు సైతం వినతి పత్రాలు అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం మారిందే తప్ప రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు.

వివరాలు 2లో..



- గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇస్తారా.?? ఇవ్వరా??
- అసలు నిర్మాణాలే లేకుండా ఎంపికలు ఎలా చేశారు..??
- 15 ఏళ్లయినా పూర్తికాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు
- ఇంకెప్పటికీ పూర్తయితాయో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తెలియజేయాలి

# ఏంటీ దారుణం ..?

- ఇన్నాళ్ళుగా లేని ఇబ్బంది ఇప్పుడెక్కడిది ..
- ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- పోలీస్ ,రెవిన్యూ అధికారులు ఇన్నాళ్లు ఎక్కడికిపోయారు ..?
- రాజకీయ లబ్ధికోసమే మమ్మల్ని వీధిపాలు
- లబోదిభో అంటున్న నిరుపేద కుటుంబాలు

2లో

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) - మండల కేంద్రంలోని మల్లారం గ్రామ శివారులో అసంపూర్తిగా ఉన్న రెండు పడకల ఇళ్లలో ఎంతో కాలంగా గుడారాలు వేసుకొని నివాసం ఉంటున్న ఆక్రమణదారులను స్థానిక రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో దమ్మపేట పోలీసులు శనివారం కొరడా జులిపించారు . డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్దకు చేరుకొని గుడారాలు వేసుకొని ఉంటున్న వారిని గుడారాలు తొలగించి అదుపులోకి తీసుకునే క్రమంలో తీవ్ర ఘర్షణ నెలకొంది.





# చెరువులో దూకి భార్య భర్తల ఆత్మహత్య

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : చెరువులో దూకి భార్యాభర్తల ఆత్మహత్య చేసుకున్న సంఘటన సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,సత్తుపల్లి మండల బుగ్గపాడు గ్రామానికి చెందిన పంతంగి కృష్ణారావు (55) ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు ఆయన భార్య పంతంగి సీత (53)వ్యవసాయ కూలీ గా జీవనం సాగిస్తున్న తరుణంలో భార్య భర్తలు ఇద్దరూ కలిసి శనివారం తెల్లవారుజామున 3.00 గంటల సమయంలో స్థానిక రావి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుగ్గపాడులో చోటుచేసుకుంది.

2లో

# చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకోము





- లొంగిపోయిన మావోయిస్టులతో ఆత్మీయ సమ్మేళనం
- అప్పుడు పోస్టర్లలో....... ఇప్పుడు ఇంట్లో
- మీ సంక్షేమం మా బాధ్యత అంటున్న పోలీసులు
- భారీ సంఖ్యలో లొంగిపోయిన మావోయిస్టులు
- ఆప్యాయంగా వడ్డించిన జిల్లా ఎస్పీ

వివరాలు 3లో..



## ఆగి ఉన్న లారీలను ఢీ కొట్టిన మరో లారీ

పెనుబల్లి మేజర్ సూర్య న్యూస్: పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆగి ఉన్న లారీలను మరో లారీ ఢీకొనడంతో లారీలు స్వల్పంగా ధ్వంసం అయ్యాయి. శనివారం మండాలపాడు వద్ద జాతీయ రహదారిపై సత్తుపల్లి వైపు నుండి వియ్యం బంజర వైపు వస్తున్న టిప్పర్ లారీ ఆగి ఉంది. దాని వెనుక డీసీఎం వ్యాను ఆగి ఉంది. వియ్యం బంజర వైపు వెళ్తున్న మరో లారీ డీసీఎం వ్యాన్ ని ఢీకొనడంతో డీసీఎం వ్యాను టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం వ్యాను, లారీ వెనుక, ముందు భాగాలు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికి గాయాలు కాలేదు. విఎం బంజర్ పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి విచారణ చేపట్టారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 19, జనవరి 2025

# అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రధాన ఎజెండాగా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని, అవధులు లేని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించి కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో పరిధిలోని ప్రగతి మైదానంలో రూ.20లక్షలు, అదేవిధంగా రూ.25లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎంపవర్మెంట్ సెంటర్ అభివృద్ధి పనులకు అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించానని తెలిపారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వివిధ పథకాల్లో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలని తావుండబోదని, సమస్యలులేని ప్రతి వార్డు, ప్రతి పంచాయతిగా తెర్చిదిద్దే వరకు విశ్రమించబోనను స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన క్రీడారగం పై దృష్టిసారించానని, అందుబాటులో ఉన్న క్రీడామైదానాలను, ఓపెన్ జిమ్ములను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతోపాటు పంచాయతి కేంద్రాల్లో క్రీడాకారులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి క్రీడలను, క్రీడాకారులని ప్రోత్సహిస్తానని తెలిపారు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణం, హరిత హెూటల్, అభివృద్ధికి బాటలువేసే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తన కల అని వాటిని సాకారం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, శేషాంజన్ స్వామి, డీఈ రవీందర్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, విజయ్ కుమార్, రూక్మెందర్ బండారు, అంబుల వేణు, లక్ష్మణ్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, నెరేళ్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, లింగేష్, జోసెఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పరిస్థితి అగమ్య గొచరం

మొదటి పేజీ తరువాయి



గత ప్రభుత్వం సుమారు 850 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తున్నామని చెప్పినప్పటికీ కేవలం 200 ఇండ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తి అయ్యాయి. పూర్తి అయినా ఇండ్లను కూడా లబ్ది దారులకు అందించకుండా పెండింగ్ లో పెట్టడం వల్ల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిలావస్థకు చేరుకున్నాయి.

### ఎంపికైన లబ్ధిదారుల జాబితా రద్దు చేసారా ???

సుమారు 2 యేండ్ల క్రితం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలు ఇస్తామంటూ ఆనాడు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, రెవిన్యూ అధికారులు ప్రతి వార్డులో తిరిగి అర్హులైన వారిని ఎంపిక చేశామంటూ గొప్పలు చెప్పుకున్నారు. అందులో కొంతమంది వార్డు కౌన్సిలర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని అడ్డు పెట్టుకొని అనర్హులను కూడా ఎంపిక చేసారని సర్వత్రా విమర్శలు వినిపించాయి. అయినా కొంత మంది లబ్ధిదారులు ఎంపిక విషయంలో తప్పులు దొర్లాయని విమర్శలు చేసినప్పటికీ అధికారులు సైతం పెడచెవిన పెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా ఆనాటి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు ప్రజలను మభ్యపెట్టి ఆ జాబితాలో ఉన్న పేర్లు అసలైన లబ్దిదారులవేనంటూ కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ది దారులకు ఎంపిక పత్రాలను అందజేశారు. ప్రభుత్వం మారడంతో గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా రద్దు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయం పై అధికారులు, ప్రజా ప్రతినిధులు కానీ స్పష్టత ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని పై జిల్లా కలెక్టర్ స్పందించి గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పూర్తి అయినా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేందుకు చొరవ చూపాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించాలి

ఎమ్మెల్యే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి వాటి పరిస్థితిని గత ప్రభుత్వ లబ్ధిదారుల ఎంపిక పరిస్థితిని పరిశీలించాలని లబ్ది దారులు కోరుతున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో నిరుపేదలకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఆ లబ్ధిదారుల పరిస్థితి ఇప్పుడు అగమ్య గొచరంగా మారిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందా ??? రాలేదా ??? ఏమి చెప్పాలో తెలియక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. 15 ఏళ్లుగా పూర్తి చేయకపోయినా లబ్ధిదారుల్ని ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. అవి ఎప్పటి లోపు పూర్తి చేస్తారో ప్రభుత్వము ప్రజాప్రతినిధులు స్పష్టం చేయాలని గత లబ్ధిదారులను పరిగణంలోకి తీసుకుంటారా లేదా కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు తెలియజేయాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి వాటి స్థితిగతులను వివరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# దమ్మపేటలో ఘనంగా దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** మండల కేంద్రంలోని బాలాజీ థియేటర్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల అధ్యక్షుడు ఎండి వలీ పాషా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం దివంగత నందమూరి తారక రామారావు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్నారని అన్నారు నిరుపేదల కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చేసి ఆవిర్భావం చేసిన తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం నిర్వహించి పేద ప్రజలకు జీవితాలలో వెలుగులు నింపిన మహా ప్రజా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ ఒకే తాటిపై నిలిచి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, నాయుడు వీరస్వామి, పూకే కుమారి,షేక్ మౌలాలి, భోగి సత్యం,బంధం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# ఏంటి దారుణం ..?

మొదటి పేజీ తరువాయి



ఇంతకాలంగా రెవిన్యూ, పోలీసులు అధికారులు కళ్ళు మూసుకుని ఉన్నారా అంటూ నివాసితులు తీవ్ర ఆవేదన ను వ్యక్తం చేశారు. నిరుపేదలమైన తమకు ఉండటానికి ఎలాంటి ఆసరా లేకపోవటం వల్లనే గత నాలుగు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లపై గుడారాలు వేసుకొని ఉంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఉప తాహసిల్దార్ వాణి మాట్లాడుతూ ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని అన్నారు . స్థానికంగా నివాసముంటున్న నిరుపేద కుటుంబాలు తమకు న్యాయం చేయాలంటూ అధికారులను వేడుకున్నారు. ఇప్పటికిప్పుడు కాళీ చేసి వెళ్ళిపోమంటే తమకు చనిపోవటమే దిక్కని కొంతమంది ఆ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది . స్థానిక పోలీసులు,రెవిన్యూ అధికారులు వారికి సర్ది చెప్పి ఇల్లు లేని వారి పేర్లను రాసుకొని జాబితాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇళ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వటంతో గొడవ సద్దు మణిగింది. శాంతించిన ఆక్రమణదారులు ఇళ్లు లేని వారికి త్వరలోనే ఇళ్లను మంజూరు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు. ఈ క్రమంలోనే స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో గుడారాలను తొలగించి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే విచారించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసముంటున్న అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేయాలనీ వేడుకుంటున్నారు.

# చెరువులో దూకి భార్య భర్తల ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

తెల్లవారుజామున భార్య ,భర్తలు ఇద్దరు గ్రామ సమీపంలోని రావి చెరువు వద్దకు నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు స్థానిక సీసీ కెమెరాలు రికార్డు అవ్వడంతో గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వటంతో మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, మృతులకి ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు అల్లుళ్ళు ఉన్నారు, భార్యాభర్తల మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సింది.

# భద్రాచలంలో ఘనంగా ఎన్ టీ ఆర్ 29వ వర్ధంతి వేడుకలులి

### ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ల వెంకట్రావు...



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్):–** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం భద్రాచలం కూనవరం రోడ్డు లోఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులుఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు... శనివారం నిర్వహించినఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రా వు హజరైనారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు ప్రజలు మెచ్చిన గొప్ప నాయకుడని అటువంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు... ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్టీఆర్ అనేక ప్రభుత్వసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి గిరిజన, దళిత, బిసి వర్గాలు మహిళలకు మంచి పాలన అందించారని ఆయన తెలిపారు.. ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని,మండల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజలకు అందుబాటులో ఉన్న పాలన చేశారని,మండల వ్యవస్థ ఏర్పాటు చేసి అన్ని శాఖలు అందుబాటులో ఉండే విధముగా ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని ఆయన ఆ సేవలనుఎమ్మెల్యే గుర్తు చేశారు.. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించి ప్రజలకు కూడు గూడు గుడ్డ నినాదం, సంక్షేమ పథకాల తో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీం, సురేష్ కుమార్, రాము, నాగేశ్వరరావు, రాము, దేశప్ప, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకోము



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి కాలం చెల్లిన సిద్ధాంతాలతో విసుగు చెంది లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టులు, వారి కుటుంబాలతో చర్ల పోలీస్ స్టేషన్లో శనివారం సిఐ రాజు వర్మ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి జిల్లా పోలీస్ బాస్ బిరుదు రాజు రోహిత్ రాజు హాజరయ్యారు. 2024వ సంవత్సరంలో లొంగిపోయిన మావోయిస్టులతో పాటు ప్రస్తుతం దళంలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టులు అమాయక ఆదివాసీలను బెదిరించో భయపెట్టో దళంలోకి చేర్చుకొని వారితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తున్నారని ఉనికి చాటుకునేందుకు అభివృద్ధి నిరోధకులుగా తయారయ్యారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి కోసమై ఎన్నో పథకాలు చేపడుతుండగా మావోయిస్టులు అభివృద్ధి పంటకులుగా మారుతూ ఆదివాసీల భవితవ్యాన్ని తిరోగమనంలోకి నడుతున్నారన్నారు. మావోయిస్టులు అభివృద్ధికి సంబంధించిన పనులు చేస్తే తాము తమ చర్యలను ఆపివేస్తామని వారు అలా చేయగలరా అని ప్రశ్నించారు.గతంలో చర్ల మండలంలో 30 మందికి పైగా దళంలో పనిచేసేవారని అభివృద్ధికి ఆకర్షితులై వారందరూ లొంగుబాట పట్టగా ప్రస్తుతం చర్ల మండలానికి సంబంధించి కేవలం నలుగురు మాత్రమే దళంలో ఉన్నారని తెలిపారు. వారు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. 2024లో మొత్తం 36 మంది మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు లొంగిపోయారని వారికి ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందించి పునరావాసం కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఆదివాసీలను అభివృద్ధి చేసే విషయంలో డబ్బుకు వినపడబోమని వారి నమ్మకాన్ని గెలవడమే తమకు ముఖ్యమని అన్నారు. మారుమూల గ్రామమైన చెన్నాపురంలో అత్యధిక సౌకర్యాలతో ఆసుపత్రి ప్రారంభించబోతున్నామని భవిష్యత్తులో ఏ ఆదివాసి అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయస్థితికి నెట్టబడే అవకాశంగా ఉండదని భరోసా ఇచ్చారు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబాలతో సంతోషంగా గడపాలని తెలంగాణకు చెందిన మావోయిస్టు అగ్రనేతలకు విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ గ్రామాల్లోని యువత చక్కగా చదువుకొని ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలి తప్ప ఉద్యమం వైపు వెళ్లకూడదని దిశ నిర్దేశం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తూ చదువుకునే యువతకు ఉద్యోగాలు సాధించే విధంగా వారికి అవసరమైన సౌకర్యాలను అందించేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయడంతో ఆదివాసి విద్యార్థులు, ఉద్యోగార్థులు పడుతున్న ఇబ్బందులను గూర్చి సిఐ రాజు వర్మ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన ఆదివాసీ యువకులతో మాట్లాడి వారి సమస్యను ఆకళింపు చేసుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి కుల ధ్రువీకరణ పత్రాల సమస్యను తీసుకువెళ్లి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లొంగిపోయిన మావోయిస్టులకు నిత్యావసర సరుకులు, రగ్గులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ఆత్మీయ విందులో లొంగిపోయిన మావోయిస్టులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ ఎంతో ఆప్యాయంగా ఆహార పదార్థాలను వడ్డించారు.



### చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకోము..... భద్రాచలం ఏ ఎస్ పి -విక్రాంత్ కుమార్ సింగ్



మావోయిస్టు పార్టీ నుండి ధైర్యంగా బయటికి వచ్చి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన వారికి చెక్కులు ఇచ్చి చేతులు దులుపు కోకుండా వారి భవిష్యత్తును బంగారుమయం చేసేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాలుగా సహాయం అందిస్తామని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించడంతోపాటు వారి బాగోగులను కూడా చూసుకుంటున్నామన్నారు. పునరావాసం కింద ప్రభుత్వం తరపున వివిధ పథకాలలో లబ్ధిదారులుగా చేసి ఆర్థిక స్వావలంబనలో ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే తమ బాధ్యత అని ఏ కష్టం వచ్చినా నిరభ్యంతరంగా పోలీసులను సంప్రదించవచ్చు అన్నారు.

### భారీ సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటు

చతిస్గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా ఎర్రపల్లి ఆర్ పి సి కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు శనివారం చర్ల పోలీస్ స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ అశోక్ ఆధ్వర్యంలో లొంగిపోయారు. వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలను అందించారు. గతంలో వాంటెడ్ పోస్టర్లలో కనిపించిన మావోయిస్టులు లొంగుబాట పట్టి జనజీవన స్రవంతిలో కలవడంతో వారి కుటుంబ సభ్యులు బంధువులు సంతోషిస్తున్నారు. వాంటెడ్ పోస్టర్లలో ఉండే కంటే ఫ్యామిలీతో ఉండటమే మేలు అని భావించి లొంగిపోయారు.ఛత్తీస్ఘడ్ లో వరుస ఎన్కౌంటర్లు జరుగుతుంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం పోలీసుల కృషి వల్ల మావోయిస్టులు లొంగుబాట పడుతున్నారు. గత సంవత్సరం 36 మంది మావోయిస్టులు లొంగుబాట పట్టారు. ఈ సంవత్సరం మొదటి నెలలోనే 20 కి పైగా మావోయిస్టులు లొంగిపోవడం ఫ్రెండ్లీ పోలీసింగ్ ఫలితమేనని చెప్పవచ్చు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఓ ఎస్ డి పరిరితోష్ పంకజ్, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజేందర్, చర్ల ఎస్సై నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది, ఆదివాసీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నాలుగు సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య, (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సహాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు, కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లే అవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డు మంజూరులో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని, అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడానికి గాను 10796 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన, కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చిహ్నాం వద్ద శనివారం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు టిడిపి నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు టిడిపి జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు ఆయన వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం లో దిక్కుల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని, మహా నాయకుడి అడుగుజాడల్లో ప్రజల కోసం నిరంతరం వ ం న వ ం ం ద ం ం పనిచేయాలాన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పరిశీలన జాబితా ఒక గందరగోళం

### రేషన్ కార్డుల పరిశీలన జాబితాలో చాలా మంది పేర్లు గల్లంతులి

### రేషన్ కార్డుల పరిశీలన జాబితాలో పేర్లు రానట్టు వంటి వారికి అవకాశం కల్పించి అర్హుల జాబితాను ప్రకటించాలిలి

### మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు డిమాండ్



**కొత్తగూడెం (అర్బన్)–** దరఖాస్తు చేసుకున్న చాలామంది లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేకపోవడం రేషన్ కార్డు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పదో వార్డులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డుల లబ్ధిదారుల పరిశీలన జాబితాను దేని ఆధారంగా తయారు చేశారో అర్థం కాని అయోమయ స్థితిలో ఆ జాబితా ఉన్నదని ఆయన అన్నారు. అనేకమంది రేషన్ కార్డుల కోసం ఆన్లైన్లోను, కలెక్టర్ ఆఫీస్ లో, తాసిల్దార్ ఆఫీసుల్లో, ప్రజా పాలనలో దరఖాస్తు చేశారని వీటిలో చాలామంది పేర్లు ఈ జాబితాలో లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత అనేక సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా జారీ కాలేదని, ఇప్పుడైనా రేషన్ కార్డులు వస్తాయని సంతోషించిన ప్రజలకు ఈ జాబితాను చూడటంతో ఇప్పుడు కూడా రేషన్ కార్డులు రాకపోతే ఇక రేషన్ కార్డు రావడం కష్టమేనని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, చిన్న పిల్లల పేర్లు, పెళ్లయి వచ్చిన కోడల పేర్లు చేర్చుకునేందుకు అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే కుటుంబ సర్వే కులగననలో రేషన్ కార్డు లేదని సర్వేలో రాయించుకున్న వారి పేర్లు కూడా అనేకమందివి రాలేదని దీన్ని బట్టి చూస్తే ఏ ఆధారంగా లబ్ధిదారుల పరిశీలన జాబితా తయారు చేశారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఇట్టి సమస్యలను కౌన్సిలర్స్ ద్వారా తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్న సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ నిబంధనను సడలించి వారికి నూతన కార్డులు మంజూరు చేయాలని, అలాగే ఎవరి పేర్లు అయితే జాబితాలో రాలేదొ అర్హత కలిగిన వారి నుండి నూతన దరఖాస్తులు తీసుకొని వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించినట్లు మునిగడప తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకురాలు ముద్దం మార్తమ్మ, బి జాన్ బి ,శకుంతల, ముంతాజ్, నూరి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ

**అర్హులైన గిరిజన అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానం**

**ఈనెల 20 నుండి 23 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలి**

**భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం నందు అభ్యర్థులు స్వయంగాతమ దరఖాస్తులు సమర్పించుకోవాలి**

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ వెల్లడి**



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్త చేయుటకు ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల విద్యార్హతలు పి జి లో ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి సైకాలజీ లేదా క్లినికల్ సైకాలజీలో విద్యార్హతలో పొందిన మార్కుల ఆధారంగా ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడుతుందని ఆయన తెలిపారు.. అభ్యర్థులు ఈనెల 20 నుండి 23 వ తేదీలోగా తమ దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయ అధికారి వారి కార్యాలయము ఐటిడిఏ భద్రాచలం నందు స్వయంగా సమర్పించాలని, దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన, ఇంటర్వ్యూ ద్వారా ఖాళీ పోస్టుల వారీగా ఎంపిక చేయబడతాయని, వివరాల కోసం ప్రాంతీయ సమన్వయ అధికారి వారి కార్యాలయం భద్రాచలం చరవాణి నెంబర్ 9704178525 ద్వారా తెలుసుకోవాలని ఆయన ఆయన పేర్కొన్నారు... అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనా ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని, బయోడేటా ఫారం ద్వారా నమర్పించకూడదని, అభ్యర్థులు అసంపూర్తిగా లేదా తప్పుడు సమాచారంతో నింపిన దరఖాస్తులు తిరస్కరించబడతాయని, అభ్యర్థులు ఏ విధమైన అననుకూల మార్గాలను అనుసరించిన లేదా నియమాలను పాటించకపోతే ఆ దరఖాస్తులను తక్షణమే తిరస్కరించబడతాయని, పీవో ఐ టి డి ఏ భద్రాచలం ప్రామాణిక అధికారి అవసరమైనప్పుడు ఖాళీలను పెంచడం లేదా తగ్గించడం నోటిఫికేషన్ ను ఎప్పుడైనా రద్దు చేసే అధికారం కలిగి ఉంటారని ఆయనతెలిపారు..ఎంపిక కాబడిన అభ్యర్థులు చర్ల, దుమ్ముగూడెం, టేకులపల్లి, సింగరేణి ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో పనిచేయవలసి ఉంటుందని అన్నారు. గతంలో స్టూడెంట్ కౌన్సిలర్ ఔట్సోర్సింగ్ నిర్వహించిన ఇంటర్వ్యూలు కొన్ని అనివార్య కారణాలవల్ల రద్దు చేయడం జరిగినదని, ఈ విషయాన్ని దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ ఆర్ సి ఓ నాగార్జున రావు తెలిపారు.

# సంక్షేమ పథకాల సర్వే పూర్తి చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం అందించిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను ఆదివారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లాలోని డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , జెడ్పి సీఈవో, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు తో జిల్లా అధికారులు కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను పూర్తిచేసుకుని గ్రామ సభల నిర్వహణకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులు కింద మహిళలను నమోదు చేయాలని, కుటుంబంలో మహిళల బ్యాంక్ అకౌంట్ ను నమోదు చేయాలని సూచించారు. రేషన్ కార్డ్ లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని పరిశీలించి వాటిని కూడా గ్రామసభల్లో పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా జాబితాలో లేనటువంటి అర్హులను గుర్తించి వారి దరఖాస్తులను కూడా స్వీకరించి నిర్దేశిత ఫారంలో పొందుపరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక ను తప్పకుండా పూర్తి చేయాలని, పేదలలో నిరుపేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి





**విగ్రహానికి నివాళులర్పించిన ఆరెం దంపతులు**

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తెదేపా నాయకులు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** సినీ నటుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.వర్ధంతి కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఆరెం రామయ్య,ఏన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేక పౌరాణిక,జానపద చిత్రాల్లో నటించి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని,అనంతరం రాజకీయరంగ ప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలో ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రానికి అమూల్యమైన సేవలు అందించి,ప్రజల కోసం నిరంతరం పని చేసి ఆదర్శవంతమైన పాలనని అందించారని అన్నారు.ప్రజలకు సమర్థవంతమైన పాలనను అందిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారన్నారు.ముఖ్యమంత్రిగా అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రారంభించారని,రైతుబీమా,2 రూపాయలకు కేలో బియ్యం పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు.తెలుగు వారి ఖ్యతి,భాష,సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచమంతటా గుర్తింపు పొందడానికి ఎన్టీఆర్ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.కార్యక్రమ అనంతరం తెదేపా నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ,వివిధ పార్టీల నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు,యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి,గుండెపిన్ని వెంకటేశ్వర్లు,యాసా నరేష్ వడ్డే వెంకటనారాయణ,చలమల గోవిందు,రొకటి నరసింహారావు, రాయపాటి వెంకటేశ్వర్లు,పొదిలి రామారావు,గుత్త రమేష్,కొండెం వెంకటేశ్వర్లు,ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం జెండాను ఆ పార్టీ జిల్లా నాయకులు గుడిపూడి మోహన్ రావు ఎగురవేసి మాట్లాడారు. తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అనంతరం తారక రామారావు వర్ధంతి సందర్భంగా అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల రామ్ శేఖర్, గోరంట్ల రవి, మోత్కూరి సతీష్, మూడు కృష్ణ, రాయల రాజేష్, కనగాల సతీష్, అనిల్, బద్రు, చందర్, అభిమానులు రావూరి సతీష్, సామినేని సాయి, సాదిక్, సంపత్, పార్దు, హరీష్, సొసైటీ డైరెక్టర్ గుడిపూడి కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**రేషన్ కార్డుల సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈఓ నాగలక్ష్మి**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలో జరుగుతున్న ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈఓ బి నాగలక్ష్మి తెలిపారు.శనివారం జూలూరుపాడు మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో మండల అధికారులు నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వే జడ్పీ సీఈఓ పరిశీలించారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సరైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,ఎంపీఓ తులసీరామ్,గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో కోతకు నేల రాలుతున్న భారీ వృక్షాలు

**అధికారుల నిర్లక్ష్యం అవగాహన లోపమేనా!**



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో అభివృద్ధి పేరుతో భారీ వృక్షాలు రంపపు కోతకు నెలరాలిపోతున్నాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి ఆర్ అండ్ బి ఆఫీస్ వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణతో పాటు సెంటర్ లైటింగ్ నిర్మాణం పనులు కొనసాగించడానికి భారీ వృక్షాలు అడ్డురావడంతో అటవీశాఖ అనుమతులతో చెట్లను తొలగించడం దారుణమని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం లక్ష రూపాయలను నిధులు వెచ్చించి నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదిగాయి. సుమారు 30 నుండి 35 సంవత్సరాల కాలం నాటి చెట్లను తొలగించడం అధికారుల నిర్లక్ష్యం అవగాహన లోపం ఇలాంటివి పునరావృతం కాకుండా అభివృద్ధి నిర్మాణాలు చేపట్టాలని పర్యావరణ ప్రేమికులు తెలియజేస్తున్నారు.

**అటవీశాఖ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రాణా ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎఫ్.డి. ఓ.**



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వాపురం రేంజ్ పరిధిలో అటవీశాఖ ఫారెస్ట్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడంతో. శనివారం వెంకటాపురం బిట్ పరిధిలో రైల్వే ట్రాక్ సమీపంలో కంటైనర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన మణుగూరు సబ్ డివిజన్ అధికారి సైహద్ ముక్సుద్ మొహిద్దిన్. ఈ ప్రాంతంలో స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల పాల్వంచ వైల్డ్ లైఫ్ ఏరియా మరియు అశ్వాపురం రేంజ్ సరిహద్దు సమీప ప్రాంతంకావడంవల్ల వన్య ప్రాణులను కాపాడడంతోపాటు, అడవులను సంరక్షణ, అటవీ ఉత్పత్తులు కాపాడడం తోపాటు వేసవికాలంలో అడవుల్లో చెల రేగే అగ్ని కీలలను నియంత్రించడానికి ఫైర్ బ్లోయర్స్అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. బేస్ క్యాంప్ మరియు ఫారెస్ట్ సిబ్బందితో షిఫ్ట్ వైజ్ గా డ్యూటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ సిద్ధబోయిన రమేష్, సిబ్బంది, మరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామమందిర నిర్మాణానికి 50,000 విరాళం



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్ )-**మొండికుంట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు వాస్తు సిద్ధాంతి పదిరావూరి శ్రీనివాసచారి శనివారం 50,116 రూపాయలను విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా రామ మందిరం నిర్మాణ కమిటీ సభ్యులు గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన పదిరావూరి శ్రీనివాసచారి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### -భారీగా అన్నదానం , -వనమా వాసు చేయూత

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వనమా వాసు సౌజన్యంతో ఖమ్మం నగరంలోని కోర్టు దగ్గరలోని మైసమ్మ గుడి వద్ద శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి భారతదేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఒక లెజెండ్ ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే తెలుగుజాతికి ఒక గుర్తింపు తీసుకువచ్చిన ఎన్టీఆర్ సినిమా రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేశారని, పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బలహీనవర్గాలకు చెందిన అనేకమంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఉన్నత స్థాయిలో నిలిపారని మహిళలకు ఆస్తి హక్కులో వాటా కల్పించారని ,ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి తెలుగు జాతి ఉన్నంత కాలం వారి హృదయాల్లో పదిలంగా ఉంటారని తెలిపారు ఇటువంటి లెజెండ్ కు భారతరత్న ప్రకటించాలని ఎన్టీఆర్ అభిమానులందరూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,నగర మేయర్ పునుకొల్లు నీరజ , రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథమ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ ,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు , టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు



గుంటుపల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ , తాళ్లూరి జీవన్ కుమార్ , ఖమ్మం నగర కార్పొరేటర్లు కర్ణాటి కృష్ణ , చిరుమామిళ్ల లక్ష్మీ ,సరిపుడి రమాదేవి , కొత్తపల్లి నీరజ , నాగండ్ల కోటి , తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం కు సంబంధించిన నాయకులు కొండబాల కరుణాకర్ , విక్రమ్ , తిరుపతి రావు , నల్లమల వెంకటేశ్వరరావు , తోటకూర శివయ్య ,మందడుపు సుధాకర్ , పులిపాటి ప్రసాద్ , మందటి నరేష్ చౌదరి , మల్లెంపాటి అప్పారావు , నాగార్జున శ్రీను , పాలడుగు కృష్ణ ప్రసాద్ , జట్ల శ్రీనివాసరావు , చిరుమామిళ్ల నాగేశ్వరరావు , సరిపూడి సతీష్ , పైడిపల్లి సత్యనారాయణ , పగడాల నాగరాజ్ యాదవ్ , వల్లభనేని రామారావు , వడ్డెం విజయ్ , లింగాల రవికుమార్ , పారుపల్లి సురేష్ , సుర్దేపల్లి వెంకటేశ్వర్లు , చుంచు గోపి , వైకుంఠం శ్రీనివాసరావు , యనమద్ది రాధాకృష్ణ , గొల్లపూడి హరికృష్ణ , చేతుల నాగేశ్వరరావు , కట్టా కృష్ణార్జున , వనమా విశ్వేశ్వరరావు , పాపినేని రమేష్ , కర్నాటి వీరభద్రం , ఉప్పర్ల వెంకటేశ్వరరావు , దుద్దుకూరి సత్యనారాయణ , చుండూరి రాజేశ్వరి , తాడిశెట్టి స్వాతి , మేకల సత్యవతి , రంగిశెట్టి మంగమ్మ , చావా రామారావు , నల్లమల శీను ,చావా అజయ్ ఇంకా అనేకమంది ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన వనమా వాసు కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**





మండల కేంద్రమైన ఏనుకూరు లో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు ప్రధాన కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి మాజీ ఎంపీపీ ఆర్ఎం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోపేల శ్యామల చేతుల మీదుగా పండ్లు పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ రంగంలో ఎన్నో పాత్రలు పోషించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నిరుపేదలకు రెండు రూపాయలకే రేషన్ బియ్యం అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశ రాజకీయాల్లో తెలుగుజాతిని కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరు అప్పారావు, ఆరెం రామయ్య, నామ వెంకయ్య, మాదినేని బాబురావు, మేడ ధర్మారావు,జాస్తి జనార్ధన్, పొన్నం హరికృష్ణ, సాయిలు నాగయ్య, కొమ్మూరి శంకరయ్య,మాదినేని అశోక్, కంచర్ల శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎర్ర రమేష్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**





జనవరి 18 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎర్ర రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా కమిటీ ఉపా ధ్యక్షులుగా ఎన్నుకున్న ఎర్ర రమేష్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో స్ యూనియన్ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనముగా నందమూరి తారకరాముని 29వ వర్ధంతి

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



వైరా పట్టణంలో నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాత నట సర్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన వైరాశాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ చైతన్యాన్ని దేశ రాజకీయాలను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి ప్రపంచ దేశాలలో తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎన్టీ రామారావు అనికొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారు సురేందర్ మన్నంపల్లి ప్రదీప్ నూకవరపుఅయ్యప్ప వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు.మండల ప్రెసిడెంట్ కిలారు సురేంద్ర. టౌన్ ప్రెసిడెంట్ మన్నెపల్లి ప్రదీప్ తెలుగుయువత మండల అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి మండల నాయకులు మందడపు మధుసూదన్ రావు, మోతుకూరి వెంకటేశ్వరావు, బొల్లెపల్లిశ్రీను, చింతల శ్రీనివాసరావు కోడెదాసు పర్సా రామకృష్ణ, పమ్మి అర్జున్, చావా కాంతారావు, రమేష్, నారాయణ, కట్టా నరసింహ రావు, వెంకన్న, మురళి, సత్య. పాలేటినరసింహారావు. పొదిలా హరినాథ్ రాజశేఖర్ గుమ్మా రోశయ్య మిట్టపల్లి నాగి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ వీలునామా సృష్టించి భూమిని కాజేయాలని చూస్తున్నారు

### -మాకు న్యాయం చేయండి లేకుంటే పురుగుమందే దిక్కు
### - తాసిల్దార్ ఆఫీస్ ముందు రామచంద్రయ్య కుటుంబం పురుగు మందు డబ్బాతో నిరసన

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



దొంగ వీలునామా సృష్టించి తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని తమకు న్యాయం చేయాలని లేకుంటే పురుగుమందే దిక్కుఅని దీవ్వెల రామచంద్రయ్య కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తు తహసిల్దార్ ఆఫీస్ ముందు పురుగు మందు డబ్బాలతో శనివారం నిరసన వ్యక్తం చేసింది. మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బాధితుడు రామచంద్రయ్య తహసిల్దార్ ఆఫీస్ ముందు మాట్లాడుతూ కామేపల్లిలో తన స్వాధీనంలో తన తండ్రి పేరు మీద ఉన్న 10 ఎకరాల భూమి ఉందని దానిని కాజేయడానికి ఏలూరి జయమ్మ, దీవ్వెన చల్లమ్మ,దామోదర్ లు కలిసి నకిలీ వీలునామా సృష్టించి రెవెన్యూ అధికారులను తప్పు దోవ పట్టిచ్చి తమ భూమిని కాజేయటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తహసిల్దార్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని లేకుంటే పురుగు మందు తాగి ఆత్మ హత్య చేసుకోవడమే శరణ్యమని అన్నారు. దీనిపై స్థానిక తహసిల్దార్ సుధాకర్ ను వివరణ కోరగా వీలునామా ప్రకారం వ్యవహరిస్తామని తెలిపారు. రామచంద్రయ్య వినతిని ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## యుగపురుషుడు ఎన్టీఆర్

### - ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి ని పెనుబల్లి మండలంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం, లంక సాగర్ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నేతలు, డాక్టర్ ఎన్టీ రామారావు అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచంలోని తెలుగువారు గర్వపడే వ్యక్తి ఎన్టీఆర్ అని దేశ విదేశాల్లో తెలుగువారి ఆత్మగౌరాన్ని నిలబెట్టిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని పలువురు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా పేద ప్రజలే అభివృద్ధి ద్యేయంగా కిలో బియ్యం రెండు రూపాయల పథకం, పేదవాడికి పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలను మొదటిసారిగా ప్రవేశపెట్టి ప్రభుత్వ పాలన ప్రజలకు వద్దకు చేర్చిన మొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగుడికి వీల్ చైర్ వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో మందడపు అశోక్ కుమార్, కనగాల సాంబశివరావు, చింత నిప్పు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థలు దేశానికే తలమానికం

## -చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఇటీవల జాతీయస్థాయిలో ఐ. ఎ. పి. టి, హెూమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించిన జూనియర్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో స్థానిక మమత రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాల ఐ.పీ.ఎల్ విభాగానికి చెందిన నలుగురు విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కౌశిక్ రెడ్డి ,సాయి మహేష్ , జోషిత్, 10వ తరగతికి చెందిన పార్థు లు పరీక్షకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ తెలంగాణకే తలమానికంగా మారిన తమ విద్యాసంస్థల నుండి మొత్తం 9 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన జే.ఎస్.ఓ పరీక్షలో అర్హత సాధించడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో వివిధ విద్యా సంస్థల నుండి మొత్తం 15 మంది విద్యార్థులు ఈ విజయాన్ని సాధించగా, దానిలో నలుగురు విద్యార్థులు ఖమ్మం మమతా రోడ్డు నందు శ్రీచైతన్య ఒలింపియాడ్ స్కూల్ నుంచి ఎంపిక కావటం విశేషం.తెలంగాణ రాష్ట్రంలో ఎవరు సాధించని ఘనవిజయాన్ని సాధించి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో తమ విద్యార్థులు నిలిచారని వారు తెలిపారు. కేవలం ఒక చదువులోనే కాకుండా జాతీయస్థాయిలో వివిధ రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా తము రూపొందిస్తున్న ప్రణాళిక మరి ఏ ఇతర విద్యాసంస్థల్లో లేదన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించేందుకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపల్ టి ఎల్ ఎన్ శర్మ ఐ.పి.ఎల్ ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, డీన్ కె.వి.ఆర్ సైన్స్ ఉపాధ్యాయులను వారు అభినందించారు ఈ కార్యక్రమంలో డీ.జి.ఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్

## -శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్







**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతిని వైరాలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా వైరా పట్టణం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ చైతన్యాన్ని దేశ రాజకీయాలను మలుపు తిప్పిన మహెూన్నత వ్యక్తి ప్రపంచ దేశాలలో తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి దివంగత ఎన్టీ రామారావు అని కొనియాడారు.తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు భారతదేశం గర్వించదగ్గ గొప్ప నటుడు నందమూరి తారక రామారావు అని ప్రతి మనిషికి కూడు గుడ్డ నీడ కావాలని ఎన్నో సంస్కరణలతో సుపరిపాలన అందించి ప్రజా సంక్షేమంగా నిలిచారని అన్నారు తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు బడుగు బలహీన వర్గాల కోసం అట్టడుగు వర్గాలను పైకి తీసుకొచ్చిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారుఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సేలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాలేటీ నరసింహారావుపొదిల హరినాథ్ యడ్లపల్లి వీరయ్య చౌదరి బోళ్ళ గంగారావువైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ధర్న రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ చింతనిప్పు మాధవరావు, తెళ్ళూరి వీరయ్య, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), తోటకూర గోపి అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు మండల ప్రెసిడెంట్ కిలారు సురేంద్ర టౌన్ ప్రెసిడెంట్ మన్నెపల్లి ప్రదీప్ తెలుగుయువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి మండల నాయకులు మందడప్పు మధుసూదన్ రావు, మోతుకూరి వెంకటేశ్వరావు, బొల్లెపాలి శ్రీను, చింతల శ్రీనివాసరావు కోడెదాసు పర్స రామకృష్ణ, పమ్మి అర్జున్, చావా కాంతారావు, రమేష్, నారాయణ, కట్ట నరసింహ రావు, వెంకన్న, మురళి, సత్య పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## -మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



రేషన్ కార్డుల జారీ అనేది ఇంతటితో ఆగేది కాదని ఇది నిరంతరం జరిగే ప్రక్రియని మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు అన్నారు.ప్రజలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే అన్న ఆయన వీటి జారీ పై దృష్టిపెట్టినా ప్రభుత్వం త్వరలోనే కొత్త కార్డులను మంజారూ చేయాలని చూస్తోందన్నారు.

ఈ విషయంలో ఇప్పటికే కార్యాచరణను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో కులగణ ఆధారంగా జరుగుతున్న సర్వే ప్రకారం రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతుందని ఈ జారీ ప్రక్రియలో భాగంగా స్థానికంగా కొంతమంది పేర్లు లిస్టో లేని కారణం చేత ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ రేషన్ కార్డులు జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది కావున లిస్టులో పేరు రానివారు మరల దరఖాస్తు చేసుకున్నట్లయితే తరవాత అలాంటి వారి కూడా రేషన్ కార్డులు అందే అవకాశం ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు.

# ఎన్ టీ ఆర్ 29 వ వర్ధంతి

## -నివాళులర్పించిన టీ జి ఐ డీ సి చైర్మన్ మువ్వా విజయబాబు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామా రావు , ప్రజా నాయకుడు విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు 29 వ వర్ధంతి సందర్భంగా టీ జి ఐ డీ సి చైర్మన్ మువ్వా విజయబాబు బీఎస్ఎ న్ఎల్ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## -పూలమాలవేసి నివాళులు అర్పించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని నలుదిశలా చాటిన మహనీయుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు స్వర్గీయ తారకరా మారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్

## -వీల్ చైర్ వితరణ...



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జోనెబోయిన అన్నపూర్ణ దివ్యాంగుడికి వీల్ చైర్ ని అందజేశారు. రెండుకాళ్లు పనిచేయకపోవడంతో మంచానికే పరిమితమైన పెనుబల్లి మండలం పాతకారాయిగూడెం తండాకు చెందిన గుగులోతు భద్రు కు చిన్నతనం నుండి ఒక కాలు పనిచేయకపోయిన కష్టపడి డిగ్రీ పూర్తి చేసి బిఇడి కోర్సో జాయిన్ అయ్యాడు. కోర్సు పూర్తిచేసే సమయానికి రెండవ కాలు కూడా చచ్చుపడిపోయి మంచానికే పరిమితం అయ్యాడు. దీనితో పరీక్షలు రాయలేక బిఇడి కోర్సు పూర్తిచేయలేదు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు మంజూరు చేయలేదు. తన భార్య కూలీ కి వెళితేకానీ ఇంట్లో పూటగడవని పరిస్థితి. తనకు వీల్చైర్ అవసరం వుందని మండాలపాడు గ్రామానికి చెందిన జోనేబోయిన అన్నపూర్ణ ని సంప్రదించగా తను నిర్వహించే జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 7వేలు విలువైన వీల్చైర్ ను శనివారం తన భార్య క్రిష్ణవేణి కి అందజేశారు. తమ కూతురు చదువుకుటుందని ఆర్థిక స్థోమతలేని తమ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని కోరారు.

# తెలంగాణలో చేతివృత్తులు ప్రధాన పాత్ర పోషిస్థాయి

## కుమ్మర సంఘం నాయకుల సమావేశంలో" చైర్మన్ నిరంజన్".



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ సంస్కృతి వారసత్వ రక్షణలో కుమ్మర వృత్తి' చేతివృత్తులు ప్రధానపాత్ర పోషించిన చరిత్ర ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ అన్నారు. హైదరాబాద్లో తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో కులాల పేర్ల మార్పు పై శనివారం అభ్యంతరాలను స్వీకరించే కార్యక్రమంలో భాగంగా కుమ్మర పేరుకు ప్రజాపతి పర్యాయపదంగా చేర్చడం మీధ అభ్యంతరాలను ఆహ్వానిస్తూ కుమ్మర సంఘం నాయకుల ప్రతినిధులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హాజరై పై విధంగా అన్నారు. అనంతరం ఈ సమావేశానికి సంఘ నాయకులు హాజరై వారి వారి అభిప్రాయాలను కమిషన్కు వివరించడం జరిగింది.

తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి రాష్ట్ర ' ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కుమ్మర పేరు తరతరాలుగా ప్రచారములో ఉంది. జనాదరణ పొందింది .గోల్కొండ తానీశాల పాలన కాలము నుండి అక్కన్న మాదన్నల పరిపాలనలో గోల్కొండలో అమ్మవారికి కుమ్మర్లు తొలి బోనం సమర్పిస్తూ తెలంగాణ సంస్కృతినీ చాటే గోల్కొండ బోనాల ఉత్సవాలు ఝనంగా నిర్వహించిగ్రామీణ సంస్కృతి రక్షణలో కుమ్మర్లు క్రియాశీల పాత్ర పోషించారని అనిల్ కుమార్ అన్నారు.ప్రజారోగ్య రక్షణలో పర్యావరణ పరిరక్షణ లో సహజవనరుల రక్షణలో కుమ్మర్లు కుమ్మర వృత్తికి అంకితమై మానవ నాగరికత రక్షణకు పాటుపడుతున్న కుమ్మర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కుమ్మర కులానికి ఉపకులాలు లేవనికుమ్మర పేరుకు ప్రజాపతి పేరు పర్యాయపదంగా చేర్చవద్ధని చేర్చితే పలు సామాజిక సమస్యలు ఏర్పడతాయని అనిల్ కుమార్ అన్నారు. తాళ్ళ గడ్డ కుమ్మర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి' ధామ సత్యనారాయణ' దామ గోవింద్లి మాట్లాడుతూ కుమ్మర పేరుకు ప్రజాపతి పేరును పర్యాయపదంగా చేర్చడం వల్ల రాష్ట్రంలోని కుమ్మరులు సాంఘికంగా ఆర్థికంగా నష్టపోతారని అన్నారు.లంగర్ హౌస్ కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి ఆర్ వెంకటేష్ ఆర్ రవీందర్ మాట్లాడుతూ కుమ్మర పేరు మాత్రమే గెజిట్లో ఉండాలనిప్రజాపతి వద్దు కుమ్మర ముద్దు అని పలువురు వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ముస్తద్వార కుమ్మర సంఘం అధ్యక్షుడు సహాయకార్యదర్శి' సి హెచ్ ప్రేమకుమార్ ' ఆర్ చంద్ర మోహన్ తదితరులు కుమ్మర సంఘాల నాయకులు హాజరయ్యారు.తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు' రాపోలు జయప్రకాష్ ,బాల లక్ష్మి 'టి సురేందర్ బీసీ కమిషన్ అధికార్లు సమావేశానికి హాజరైనారు. రాష్ట్ర కుమ్మర సంఘాల నాయకులు సమర్పించిన విజ్ఞప్తి పత్రాలను కమిషన్ అధికారులు స్వీకరించారు.

# ఖమ్మం విద్యుత్ ఎస్ఇ కి ఆర్టిజన్ జేఏసీ మెమోరాండం

## - 20వ తేదీ నుండి నిరాహార దీక్షలు ప్రారంభం,-ఆర్టిజన్ల కన్వర్షన్ వెంటనే చేయాలి







**ఖమ్మం (సూర్య బ్యూరో):**



విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి పని చేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్ , కంప్యూటర్ ఆపరేటర్లు ను ఆర్టిజన్ అనే పేరుతో సంస్థలో విలీనం చేసుకుని 6సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారికి ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగ హక్కులు ఇవ్వలేదు . ఇకనైనా హక్కులు ఇవ్వాల్సి నదిగా కోరుతూ అర్హత బట్టి వివిధ పోస్టులలో కన్వర్షన్ చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర వ్యాప్తము గా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఎస్ఇ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగనున్నాయి . వీటికి మద్దతు కోరుతూ అధికారులకు కార్మిక నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎస్ఈ.సురేందర్ , డివిజనల్ ఇంజనీర్లు రామారావు , నాగే శ్వరరావు , ట్రాన్కో స్ ఈ వారికి వినతి పత్రంములు ఇవ్వడం జరిగింది . యూనియన్లకు అతీతంగా జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు పిలుపునివ్వడం జరిగింది . అనేక సంవత్సరాలు తరబడి విద్యుత్ శాఖలో ఎదుగు బోదుగు లేకుండా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకి ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేసి , కన్వర్షన్ చేయాలని సంస్థలో అవకాశం కల్పించాలని దీనికి అందరూ కలిసి రావాలని తెలియజేయడం జరిగింది . ఈ ప్రభుత్వమైన ఆర్టిజన్ ల బాధలు అర్థం చేసుకుని తగు న్యాయం చేయాలని కమిటీ కోరినది.

ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా శ్రీనివాస రావు , శ్రీకాంత్ , ఎల్. వి కృష్ణారావు , సంధ్య , కైరునీ ్నస , స్వప్న , నాగలక్ష్మి , రజిని , హరిత , గ లు పాల్గొన్నారు . వివిధ కార్మిక సంఘ నాయకులైన టీ.శేషగిరి రావు , ఎం .సత్యనారాయణ రెడ్డి ,ఎం.ప్రసాద్ , ముడిక శ్రీనివాస్ , బి.ఉపేందర్ , చెన్నారావు తదితరులను కలిసి మద్దతు ఇవ్వవలసినది గా కోరడం జరిగింది .

# పెనుబల్లి మండలంలో రైతు భరోసా సర్వే

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




పెనుబల్లి మండలంలో శనివారం రైతు భరోసా సర్వే నిర్వహించారు. చింతగూడెం రెవెన్యూ గ్రామం లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తముగా సర్వే నిర్వహించి వ్యవసాయేతర భూములను గుర్తించి నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిణి హర్ష నందిని, ఆర్.ఐ భాస్కర్, ఇంటెలిజన్స్ అధికారి సుబ్బారావు, పాల్గొన్నారు.

# "రేణుకాచౌదరి"ని సన్మానించిన:-

## కట్లరంగారవు-సంతోష్



**వైరాసూర్యమేజర్ న్యూస్:ః-**

రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని సన్మానించిన కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు. ఖమ్మంలోని శ్రీమతి రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయం నందు కాల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రవీణ్ కుమార్, తాడికొండ రాము, వైరా మండల కాంగ్రెస్ సేవల అధ్యక్షులు గొండేలా. రవికుమార్ మరియు కాల్వ సుజాత అభిమాన సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అనంతరం వారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించడంలో రేణుక చౌదరి కీలక పాత్ర పోషించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్,కట్ల నాగరాజు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

## -చేసిన సమావేశంలో పాల్గొన్న మట్టా దయానంద్ విజయకుమార్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,పట్టణ, మండల కాంగ్రెస్ నాయుకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి..

## -నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్లు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మధిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయములో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెండితెరను సినిమా ఐకాన్గా ఏలిన, అసాధారణ ప్రతిభ కలిగిన నాయకుడిగా రాజకీయాలను శాసించిన లెజెండ్ ఎన్టీఆర్ను ఆయన తెలుగు ప్రజల గర్వకారణమని అభివర్ణించారు. సమాజాన్ని దేవాలయంగా, ప్రజలను దేవుళ్లుగా చూసే ఎన్టీఆర్ ఎన్టీఆర్ తత్వం అందరికీ ఆదర్శనప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, మాదల నరసింహారావు, పోతినేని కోటేశ్వరరావు, మౌళి, జిల్లా నాయకురాలు కోనేరు రాణి, కొండ మోహన్ రావు, మైనేడ్ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు మున్సిపాలిటీ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన చైర్మన్ దమ్మాలపాటి...

## -డివి సన్మాన సభలో వాటర్ వర్క్స్ కార్మికులు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాటి నుండి దమ్మలపాటి వెంకటేశ్వరరావు తన తెలివితేటలతో మున్సిపాలిటీ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దారని మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్మికులు పేర్కొన్నారు. ఈ నెల 27న ప్రస్తుత పాలకవర్గం కాల పరిమితి ముగిస్తుండటంతో చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో నిరుపయోగంగా ఉన్న అనేక స్థలాలను గుర్తించి ప్రభుత్వ సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని, వీటి మూలంగా మున్సిపల్ ఆదాయం మెరుగుపడటంతో ఉద్యోగుల జీతాలు నెలనెలా అందుతున్నాయని వారన్నారు. ఇల్లందు చరిత్రలో కార్మికులు బతికున్నంత కాలం ఈ పాలకవర్గం చేసిన అభివృద్ధి పనులను మర్చిపోరని అన్నారు. అదేవిధంగా కార్మికుల జీతాల్ని రూ .12 వేల నుండి రూ. 15,600 లకు పెంచడం హర్షనీయమని, 2011 నుండి 2018 వరకు ఈఎస్ఐ డబ్బులు కార్మికులకు అందేలా సహకారం అందించారని వారు కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది అధికారుల, సమన్వయ సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని అన్నారు. అంతేకాకుండా వీరి శ్రమ ఫలితంగా స్వచ్ఛ



మున్సిపాలిటీగా రాష్ట్రంలో, దేశంలో గుర్తింపు పొందిందని అన్నారు, పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బంది రాకుండా రోజు విడిచి రోజు నీళు అందించే విధంగా వాటర్ వర్క్స్ సిబ్బంది కృషి అభినందనీయమని, పాలక సభ్యులందరూ ఒక టీం గా ఏర్పడి పని చేయడం మూలంగానే ఇల్లందు మున్సిపాలిటీ ఖ్యాతి దేశం నలమూలకు వ్యాపించిందన్నారు. ఈ ఐదు సంవత్సరాల పదవీకాలంలో పలు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించారని ఇది జీవితంలో మరచిపోని విషయమని అన్నారు. చైర్మన్ ను సన్మానించిన వారిలో ఫిల్టర్ బెడ్ సిబ్బంది ఎండి ఫయాజ్, జి రాజేష్, దుర్గం,మహేష్ ,బానోతు రాంజీ ,సంజీవ్ ,సదా నందు లు ఉండగా, ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అంత్యపాక నవీన్, మున్సిపల్ ఏఈ శంకర్, కార్మికులు నరసింహారావు, కృష్ణ ,కదారి వెంకటేష్, వీరన్న, గురునాథం, రవి, పప్పు ఉపేందర్, శ్యామ్, కొండ ప్రకాష్, భాస్కర్, టైలర్ రాజు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతికి రక్తదానం చేసిన ఇల్లందు టిడిపి తమ్ముళ్లు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఇల్లం దులో శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా టిడిపి పార్టీ యువత అభిమానులు తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న పిల్లలకోసం ఇల్లందు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాల యం లో సుమారు 100 మందితో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, కొబ్బరి కాయలు కోట్టి పూలదండాలు వేసి నినాదాలు చేస్తూ జోహార్లు అర్పించారు. ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమని ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక చరిత్ర అని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని



ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని సంక్షేమ పథకాలకు అధ్యుడు ఎన్టీ రామారావు అని తెలిపారు. ఈరోజు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశ మొత్తం ఆయన మొదలుపెట్టిన పథకాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని ఎన్టీఆర్ చూపించిన మార్గంలోనే ముందుకు నడుస్తామని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదిగి ఈ రాష్ట్రంలో కీలకంగా మారుతుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు,దాసరి గోపాలకృష్ణ,కొబ్బరి శివ,పొదిలా శ్యామ్, దేవరకొండ నవీన్, గోగేలా రాజేష్, నిమ్మల మహేష్, సతీష్, ప్రణయ్, నిఖిల్, శ్రవణ్, రాము, ముకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనముగా నందమూరి తారకరాముని 29వ వర్ధంతి

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



వైరా పట్టణంలో నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సర్వభౌమ స్వరీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన వైరాశాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ చైతన్యాన్ని దేశ రాజకీయాలను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి ప్రపంచ దేశాలలో తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎన్టీ రామారావు అనికొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారు సురేందర్ మన్నంపల్లి ప్రదీప్ నూకవరపుఅయ్యప్ప వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు.మండల ప్రెసిడెంట్ కిలారు సురేంద్ర. టౌన్



ప్రెసిడెంట్ మన్నెపల్లి ప్రదీప్ తెలుగుయువత మండల అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి మండల నాయకులు మందడపు మధుసూదన్ రావు, మోతుకూరి వెంకటేశ్వరావు, బొల్లెపల్లిశ్రీను, చింతల శ్రీనివాసరావు కోడెదాసు పర్సా రామకృష్ణ, పమ్మి అర్జున్, చావా కాంతారావు, రమేష్, నారాయణ, కట్టా నరసింహ రావు, వెంకన్న, మురళి, సత్య. పాలేటినరసింహారావు. పొదిలా హరినాథ్ రాజశేఖర్ గుమ్మా రోశయ్య మిట్టపల్లి నాగి పాల్గొన్నారు.

## ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గోళ్ళ భూపతి రావు

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )-**



భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ ను వారి కార్యాలయం లో లయన్ డాక్టర్ గొల్ల భూపతి రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను( అవుట్ డోర్ ప్లాంట్) అందజేశారు. అనంతరం గతం లో ఏఎస్పీ కార్యాలయం లో నాటి న పూల మొక్కలు, పూలతోటలు పండ్ల తోటల పెంపకం వాటి పోషణపై ఏ ఎస్ పి విక్రాంత్ కుమారు సింగ్ కు అయన వివరించారు. అంతేకాకుండ గ్రీన్ భద్రాద్రి సఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా, గత 12 సం.లు గా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ఆయనకు ఎస్పీకి వివరించారు. ఈ నేపథ్యంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ పర్యావరణ ప్రేమికుడు భూపతి రావు భద్రాద్రిలో చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ను తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ స్వయంగా ఇండోర్ మొక్కలు గురించి ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో మొక్కల పెంపకం వాటి పోషణ, నిర్వహించ వలసిన యాజమాన్య పద్ధతులు గురించి వారికి వివరించారు. కావలిసిన సలహాలు సూచనలు ఎల్లపుడు అందిస్తానని ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు.

## గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక చేయాలి

### -సిపిఎం నేతలు.

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎంపిక లో రాజకీయ జోక్యం లేకుండా గ్రామ సభల ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ సిపిఎం నేతలు కోరారు. శనివారం ఇందిరానగర్ గ్రామపంచాయతిలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తూ పనులు కల్పించాలని కోరుతూ సిపిఎం సుందరయ్య నగర్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపికలో అర్హులను రాజకీయాజోక్యం లేకుండా ఎంపిక చేయాలని, అవినీతికి తావు లేకుండా ఎంపిక జరగాలని కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులను వెంటనే పంచాయతి లో కల్పించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఆధారంగా చేసిన పని రోజుల ఆధారంగా ఎంపిక జరుగుతున్న నేపథ్యంలో ఈ పనులు కల్పించడం ముఖ్యమన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలనీ, అంతర్గత రోడ్ల నిర్మాణం ను చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి కొడెం బోస్, ఎండీ అబ్బాస్, సోమ కృష్ణ, సోమ సుజాత,వజ్జ సురేష్, పుష్ప లు ఉన్నారు.

## రాజ్యసభ ఎంపీ రేణుక ని కలిసిన కాంగ్రెస్ నాయకులు..

### -అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి18)ఉమ్మడి రాష్ట్రం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఖమ్మంలో కలి శారు. మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో రేణుకను కలిసి కారేపల్లి మండలం కాంగ్రెస్ పరిస్థితిని వివరించారు. మండలం లోని వివిధ గ్రామాలలో అంతర్గత రహదారులను సీసీ రోడ్ల గా మార్చుటకు కావలసిన నిధులను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై ఎంపీ రేణుకా చౌదరి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

# పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన 'ఎన్టీఆర్'

**– టిడిపి మండల నాయకుడు చింతిరాల వెంకటేశ్వర్లు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరనీయుడుగా నిలిచిపోయారని టిడిపి మండల నాయకుడు, ఎన్టీఆర్ వీరాభిమాని చింతిరాల వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండల కేంద్రమైన బోనకల్లు లోని స్థానిక తుమ్మలపూడి శేషగిరిరావు పాత పెట్రోల్ బంక్ వద్ద ఆ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వెండితెరపై రారాజుగా రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం సామాజిక న్యాయం ప్రజా సంక్షేమ అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందన్నారు. తెలుగు ప్రజల కేత్రి దశదిశల చాటిన గొప్ప ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎన్టీఆర్ అని, యుగపురుషుడని పేర్కొన్నారు. 29 ఏళు గడిచిన ఎన్టీఆర్ స్మృతులు నేటికీ ప్రజల కళ్ళ ఎదుట మెదులుతున్నాయన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు ఎన్టీఆర్ ను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కొమ్మినేని సైదయ్య, బానోతు శివలా, ఈ. వెంకటేశ్వర్లు, కె.ప్రభాకర్, ఎన్టీఆర్ అభిమానులు వజ్రాల సత్యనారాయణ, చేబ్రోలు వెంకటేశ్వర్లు, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డుల తర్వాతే... సంక్షేమ పథకాలు అమలు చేయాలి...

**–తహశీల్ కార్యాలయం ఎదుట సిపిఐ నిరసన**




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్)**
కొత్త రేషన్ కార్డుల విడుదల తర్వాతే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరుతూ సిపిఐ బోనకల్ మండల సమితి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శనివారం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు పలు పథకాలకు అర్హులను ఎంపిక చేయాలంటే ఆహార భద్రత కార్డు ఆధారం అన్నారు. వాటిని ప్రభుత్వం ముందుగా ప్రజలకు అందించకుండా లబ్ధిదారుల ఎంపిక చేయటం వల్ల అర్హులైన లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సమగ్రంగా ఆలోచన చేసి ఆహార భద్రత కార్డులను మంజూరు చేసిన తర్వాతనే ప్రభుత్వ పథకాలకు అర్హులైనలబ్ధిదారుల ఎంపికలు చేయాలని ఆయన కోరారు. అనంతరం తహసీల్దార్ పున్నం చందర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ సహాయ కార్యదర్శి లు జక్కుల రామారావు ఆకన పవన్, నాయకులు వంగాల కృష్ణ గుంపుల జయరాజు సంగమేశ్వర రావు శ్రీనివాసరావు రామచంద్రరావు వై గిరి, మనీష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభల ద్వారానే సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరగాలి

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు**
**– సిపిఎం మధుర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుంచి ఎంపిక చేయనున్న ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలు గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని ప్రజలకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వం వద్ద ఉందని మరలా ఈ నాలుగు పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఆ సమగ్ర కుటుంబ సర్వే ద్వారానే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయవచ్చునన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయకుండా తమ ఇష్టం వచ్చిన రీతిలో ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆనాడు దరఖాస్తుల స్వీకరించారని ప్రజలందరికి సంబంధించిన వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని మరలా దరఖాస్తు చేసుకోవాలని ఎందుకు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు? క్షేత్రస్థాయిలో సిబ్బందిని రేషన్ కార్డులకు సంబంధించిన లిస్టులను ఇచ్చి గ్రామాల్లోకి పంపి సర్వేలు చేపిస్తున్నారని ఆ లిస్టులలో చాలామంది అర్హులైన వారి పేర్లు లేకుండా ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు కావాలంటే తన పార్టీలో చేరాలని లేకపోతే ఇందిరమ్మ ఇల్లు రాదని ప్రజలను మభ్యపెడుతున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం నిబంధన ప్రకారమే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు ఎంపిక చేయాలన్నారు. అలా కాకుండా తన ఇష్టం వచ్చిన వారి పేర్లు పంపించి జిల్లా మంత్రి, ఇన్చార్జి మంత్రి ఎంపిక చేశారని ప్రజలను మోసం చేస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే ప్రజల పక్షాన ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, గుగులోతు పంతు, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీను, వేసుకోకు బాబు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల సాధన కోసం పోరాటాలు

**– సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పిలుపునిచ్చారు.పెనుబల్లి మండలం వియం బంజర్ లోని చలమాల సూర్యనారాయణ భవనంలో నల్లమాల అరుణ్ ప్రతాప్ అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాచర్ల భారతి మాట్లాడుతూ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజా సమస్యల పరిస్థితి ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వాటి పరిష్కారం కోసం మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలి అంటే వ్యవసాయ రంగం పరిశ్రమిక రంగం మరింత అభివృద్ధి కావాలని విద్య వైద్యం ఉపాధి అందరికీ అందుబాటులోకి రావడం గ్రామాల్లో పట్టణాల్లో మౌలిక వసతుల సాధన కోసం ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి,చెమట విశ్వనాథం, భూక్య ప్రసాద్, చలమాల నరసింహారావు, కండెసత్యం, చిలక రామచంద్రు, కలకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి అయిన గోవిందాపురం(ఏ) రోడ్డు నిర్మాణ పనులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**
మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి సంబంధించిన అన్ని రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాడు తలపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఈ గ్రామ రోడ్ల అద్వాన్న స్థితిగ తులను పరికించి నాడు గ్రామస్తులకు ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామానికి సంబంధించిన రోడ్ల అభివృద్ధి పనులకు ఏడు కోట్లు మంజూరు చేసిన సంగతి విదితమే. దీనిలో భాగంగా గోవిందపురం ఏ గ్రామం నుండి ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వరకు తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారంతో పూర్తయ్యాయి. గ్రామంలోని ప్రధాన అంతర్గత సీసి రోడ్డు నిర్మాణ పనులు కూడా ముగింపు దశకి చేరుకున్నాయి. భట్టి విక్రమార్క చొరవతో తమ గ్రామానికి ఇకపై ప్రయాణం మరింత సుగమం అయిందని, హామీ ఇచ్చిందే తడవుగా మాట తప్పకుండా గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్న భట్టి విక్రవ ార్కకు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, గ్రామస్తులు కృత జ్ఞతలు తెలిపారు. నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు పంచాయతీరాజ్ అధికారులు నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

# ఆహార భద్రతా కార్డుల సర్వేపై క్షేత్రస్థాయిలు పరిశీలన



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆహార భద్రత పథకం (రేషన్ కార్డులు) ద్వారా అర్హుల్కైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ శనివారం పరిశీలించారు. మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి సర్వే బృందంతో క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. ఆహార భద్రత కార్డుల కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు దక్కని చోటు

**-జాబితాలో పేరులేని పేదోళు, -సర్వేలో వందలాది మంది దరఖాస్తులు**

**-తూతూ మంత్రంగానే వ్యవసాయ కార్మికులకు భరోసా పథకం అమలు**

**-రఘునాథపాలెం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సిపిఎం నిరసన, -అర్హులైన పేదలందరికీ 12వేలు పథకం వర్తింప చేయాలి.**

**-సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి**

**రఘునాథ పాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 18 రఘునాథపాలెం మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలో రైతు భరోసా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల పథకం అర్హుల జాబితా ప్రకటనలో నిరుపేద వ్యవసాయ కూలీలకు స్థానం లేకుండా పోయిందని,సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి విమర్శించారు. శనివారం వ్యవసాయ కూలీలతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి వి, అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో వ్యవసాయ కూలీలు వేలాదిమంది పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని కానీ అమల్లోకి వచ్చేనాటికి ఊరికి 20, 30 పేర్లు మాత్రమే అర్హత పేర్లుగా ప్రకటించారని వారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలను సాకుగా చూపెడుతూ అర్హులైన కూలీలందరును ఈ పథకం నుండి అనర్హతగా మార్చారని వారన్నారు. జింకల తండ గ్రామంలో సెంటు భూమి కూడా లేని నిరుపేదలను ఈ పథకంలో చేర్చలేదన్నారు. దీనిపై అధికారులు ఉపాధి హామీ పనులు మీరు చేయలేదని సమాధానం ఇస్తున్నారన్నారు. కానీ ఆ గ్రామంలో పేదలందరికీ ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. ఉపాధి పనులకు చేశారని,కానీ వాళ్లకి ప్లే స్లిప్పులు ఇవ్వలేదన్నారు. కానీ వారు పనులు చేసి ఉన్నారని తెలియజేశారు. గత సంవత్సర కాలంగా వాళ్ళ చేసిన పనుల యొక్క రోజుల యొక్క జాబితా ప్రకటించమని అడిగితే మా వద్ద లేదని





బుకాయిస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉన్నప్పటికీ వారిని జాబితాలో చేర్చకపోవడం ముమ్మాటికి సరైన పద్ధతి కాదని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని వారన్నారు. స్థానిక వ్యవసాయ మంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి జరుగుతున్న తప్పులను సవరించి అర్హులైన పేదలందరికీ పథకాన్ని అమలయ్యే విధంగా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఈ సమస్య పైన ఆందోళన పోరాటాలు చేయనునట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూచిపూడి నరేష్, షేక్ రహీం, మైబు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ వీల్ చైర్ వితరణ...

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జోనెబోయిన అన్నపూర్ణ దివ్యాంగుడికి వీల్ చైర్ ని అందజేశారు. రెండుకాళ్లు పనిచేయకపోవడంతో మంచానికే పరిమితమైన పెనుబల్లి మండలం పాతకారాయిగూడెం తండాకు చెందిన గుగులోతు భద్రు కు చిన్నతనం నుండి ఒక కాలు పనిచేయకపోయిన కష్టపడి డిగ్రీ పూర్తి చేసి బిఇడి కోర్సో జాయిన్ అయ్యాడు. కోర్సు పూర్తిచేసే సమయానికి రెండవ కాలు కూడా చచ్చుపడిపోయి మంచానికే పరిమితం అయ్యాడు. దీనితో పరీక్షలు రాయలేక బిఇడి కోర్సు పూర్తిచేయలేదు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు మంజూరు చేయలేదు. తన భార్య కూలీ కి వెళితేకానీ ఇంట్లో పూటగడవని పరిస్థితి. తనకు వీల్చైర్ అవసరం వుందని మండాలపాడు గ్రామానికి చెందిన జోనేబోయిన అన్నపూర్ణ ని సంప్రదించగా తను నిర్వహించే జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 7వేలు విలువైన వీల్చైర్ ను శనివారం తన భార్య క్రిష్ణవేణి కి అందజేశారు. తమ కూతురు చదువుకుటుందని ఆర్థిక స్థోమతలేని తమ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా ఎన్ టీ ఆర్ వర్ధంతి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



స్వర్గీయ నందమూరి. తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సొసైటి మాజీ చైర్మన్ మోతూకూరి.వేంకటేశ్వర్లు,మండల పార్టీఅధ్యక్షులు తాత.సుధాకర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అమ్మపాలెం, చిన్నమునగాల, పెద్దగోపత్తి,రెడ్డిగూడెం గ్రామాల్లో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.మల్లుపల్లి గ్రామంలో ఎన్టీఆర్29 వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పలు గ్రామాలలో అన్నదానం నిర్వహించారు. తాత.సుధాకర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని దేశంలోనే మహాశక్తి మంతుడని,రాజకీయంగా ఎంతోమందికి మార్గదర్శి గా వున్న మాహనీయుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు దేశంలోనే తెలుగుజాతి అంటే గర్వించే విధ0గా పరిపాలన చేసారని,తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ వుంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దామ.శ్రీను, మెడ. కృష్ణ,రామ.మల్లయ్య,వెలనాటి.లక్ష్మణ్ బండారుపల్లి.భాస్కర్ రావు, కోసూరి.సత్యం, తేజవత్ సీతారాములు,వెంకన్న,అహ్మద్, చింతల. మురళీ,సైదులు,వేంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ దానెలు,సత్యం, ఆంజనేయులు,నాగేశ్చింతనిప్పు.సత్యనారాయణ,నరసింహారావు, పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నేత కుంజా వెంకన్న మృతి

**-నివాళులర్పించిన సిపిఎం నాయకులు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి18)ప్రజానాట్యమండలి కళాకారుడు కారేపల్లి మండలం ఎర్రబోడుకు చెందిన సిపిఎం సభ్యుడు కుంజా వెంకన్న(46) శనివారం మృతి చెందారు కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయనను ఖమ్మం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నిర్వహిస్తుండగా శనివారం పరిస్థితి నుంచి మృతి చెందారు. మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. అప్పటినుండి అనారోగ్య సమస్యలతో కుంజా వెంకన్న ఇబ్బందులు పడుతున్నారు. బిల్డింగ్ వర్కర్ కూడా అయిన వెంకన్న ప్రజానాట్యమండలి కళాకారుడుగా సిపిఐ(ఎం)కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ప్రజలను ఉత్తేజితులను చేసేవాడు. మృతుడు వెంకన్న కు భార్య, ఇద్దరు కుమా రులు ఉన్నారు.కుంజా వెంకన్న మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,సీపీఎం నాయకులు వజ్జా రామారావు,రేగళ్ల మంగయ్య పండగ కొండయ్య, దమ్మాలపాటి ప్రభాకర్, కురసం శ్రీను, కరపటి సీతారాములు, బోనగిరి యాదగిరి,కరకపల్లి రాజమల్లు, ఈసం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీని వాసరావు,కుర్సం సత్యనారాయణ, కడియాల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు కడియాల రాజు తదితరులు ఉన్నారు.

## కోలిన్స్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన

**-విజయ గణపతి సీడ్స్ ఖమ్మం( పి ఎస్ ఆర్ రోడ్) వారి సారధ్యంలో, - ముఖ్య అతిథి గా పులకాని.ఉపేందర్ రెడ్డి**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**






రఘునాధపాలెం మండలం పరిధిలోని చిమ్మపూడి గ్రామంలో సచ్చు లక్ష్మీ బాయ్ గారి మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు . ఈ సదస్సుకు పులకాని.ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.కోలిన్స్ సీడ్స్ వారి లిల్లీ మిరప రకం రైతులను లాభాల బాటిలో ఉంచేలా తోడ్పడుతుంది అన్నారు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక మరియు తెగుళ్ళను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం కోలిన్స్ సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత. ఈ రకం ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతో పాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, నాణ్యమైన విత్తనాలు అందించడంలో కోలిన్స్ సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. మహిళా రైతు సచ్చు లక్ష్మీ బాయ్ గారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది ప్రస్తుతం తాను సాగుచేసిన రెండు ఎకరాలలో ఎకరానికి 35 నుండి 40 కింటాలు వరకు దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పులకాని ఉపేందర్ రెడ్డి కోలిన్స్ సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ సతీష్ రెడ్డి మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో ముత్తూట్ మినీ సంస్థ బ్రాంచ్ ఏర్పాటు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 18**



మండల కేంద్రంలో ముత్తూట్ మినీ సంస్థ వారు మండల కేంద్రంలో బ్రాంచ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముత్తూ ట్ మినీ బ్రాంచ్ ను మధన్‌రాజ్ తెలంగాణ రాష్ట అధికారి,సంతోష్ కుమార్‌జోనల్ మేనేజర్,నాగరాజు రీజినల్ మేనేజర్ అడ్మిన్,రాయల ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం ఇక్కడ మినీ ముత్తూట్ బ్రాంచ్ ను ప్రారంభించామని ముత్తూట్ మినీకల్లూరు బ్రాంచ్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని యూ పీ ఎస్ రోడ్డు లో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ ప్రారంభకార్యక్రమంలో కల్లూరు బ్రాంచ్ సిబ్బంది కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ నాగలక్ష్మి వ్యాపారవేత్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు లు ఇవ్వాలని, ఎమ్మార్వో కీ వినతిపత్రం

## – అందిస్తూ అఖిల పక్ష నాయకుల డిమాండ్.



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు నిరుపేదలుగా చాలామంది ఉన్నారు, కొత్తగా పెళ్లిళ్లు అయి, పిల్లలు ఉండి , సొంత కుటుంబంగా జీవనం పొందుతున్నారు, అలాగే కొన్ని రోజుల క్రితం జరిపిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కులగనన సర్వేలో ఎన్యూమరేషన్ బ్లాక్, లో కుటుంబాలుగా విడివిడిగా, ఇండ్లను వేరుచేసి, సర్వే చేసినారు, ఆ సర్వేలో రేషన్ కార్డు చాలామంది ప్రజలు తెలిపినారు, అలాగే ప్రజా పాలన లో, మరియు గత ప్రభుత్వంలో కూడా దరఖాస్తు చేసి ఉన్నారు, పై అధికారుల ద్వారా వచ్చిన లిస్టులో, కొందరి మాత్రమే వచ్చి, రేషన్ కార్డుకు అర్హులై ఉన్న వారి పేర్లు కొందరివి రాలేదు, దీని ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి పథకం కు, రేషన్ కార్డు ప్రామాణికం అని తెలపడంతో, రేషన్ కార్డు లిస్టులో పేరులేని అర్హులై వున్నా, వారు నష్టపోతారు, కావున కలెక్టర్ , మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తక్షణమే స్పందించి, గ్రామ సభలు ప్రారంభం కాకమునుపే, రేషన్ కార్డు లిస్టులో పేర్లు రానివారి నుండి దరఖాస్తులు స్వీకరించి, గ్రామ సభలలో వీటిపై కూడా విచారణ చేసి అందరితోపాటు గా, రేషన్ కార్డు ఇవ్వాలని, లేని పక్షం లో, ప్రభుత్వం చేసే తప్పిదలను,ప్రజల కు, తెలిపి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అధికార పార్టీ తగిన గుణపాఠం ప్రజలే చెపుతారని తెలుపుతూ తిరుమలాయపాలెం మండలం లోని.బిఆర్ఎస్‌బి ఎస్ పి , సిపిఎం , డీఎస్ పి , పార్టీల ఆధ్వర్యంలో ఎమ్మార్వో ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో, బి.ఆర్.ఎస్. మండల నాయకులు,గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, మండల సంయుక్త కార్యదర్శి పోలెపొంగు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, కొమ్ము శ్రీను, జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్ ఎర్ర శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్,నెర్సుల వెంకటేష్, బి .ఎస్.పి జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు, మట్టె నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, కొమ్ము పూలే,డివిజన్ నాయకులు, పోలెపొంగు మల్సూర్, డి.ఎస్.పి మండల్ నాయకులు నేలమర్రి సురేష్ మహారాజ్, పల్లెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పై అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని

## –ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు “



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు” చేశారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మరియు రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుదీర్ అను ఈ ఇద్దరు వ్యక్తులు . మందకృష్ణ మాదిగను చంపుతామని అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆ ఇరువురి వ్యక్తులపై రాజ్యాంగపరమైన చట్టపం మైన చర్యలు తీసుకొని శిక్షించాలని లిఖితపూర్వకంగా తిరుమలయ పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు...
మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్య పదజాలంతో వ్యంగంగా మాట్లాడాడని ఇలా ఎందుకు మాట్లాడాలని దీని వెనుక ఎవరు నడిపిస్తున్నారు అని మండిపడ్డారు అలాగే మందకృష్ణ మాదిగ కు రక్షణ కల్పించాలి, కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

---

# అంబేద్కర్ పై అమిత్ షా మాటలు అభ్యంతరకరం

## –రాహుల్పై దాడిచేయడం బి.జే.పి కి అలవాటుగా మారింది.

## –ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మన్మోహన్ సింగ్...

## –విలేకరుల సమావేశంలో రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
పార్లమెంటు లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హెూమ్ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు అభ్యంతరకరమని కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి పేర్కొన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ,దొంగ సర్టిఫికెట్లతో పార్లమెంటులో అడుగుపెట్టిన వారు ఇతరులపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ ప్రతి విషయంలో మా నాయకుడు రాహుల్ గాంధీ పై దాడి చేస్తున్నారని. ఇది మంచి పద్ధతి కాదన్నారు. దేశానికి మాజీ దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివన్నారు.
అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించారని అన్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేటీఆర్ కాంగ్రెస్ పై అసత్య ఆరోపణ చేస్తున్నారని ప్రజలు అతన్ని చీదరించుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ టిపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

---

# మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

## -విలేకరుల సమావేశంలో బాధితులు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :**
కొంతమంది వ్యక్తులు పథకం ప్రకారం తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించారని అటువంటి వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మలపల్లి ప్రవీణ్, మధ్యల నటరాజ్, కోనేరు ప్రసాద్, కొంకుల రాధాకృష్ణ మాట్లాడుతూ... గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ లో మొత్తం 12 మంది పార్ట్నర్స్ ఉండగా వీరిలో నలుగురు వ్యక్తులు పథకం ప్రకారం నాలుగు డూప్లెక్స్ విల్లా లను ఓపెన్ ప్లాట్లుగా చూపి రిజిస్ట్రేషన్ చేయించారాని, నివాసం ఉంటున్న విల్లాలను ఓపెన్ ప్లాట్లుగా చూపి రిజిస్ట్రేషన్లను వారికి అనుకూలమైన వారికి రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. మోసం చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ,కష్టపడి సంపాదించిన సొమ్ముతో డూప్లెక్స్ విల్లాలు నిర్మించుకొని నివాసం ఉంటున్న ఇంటిని ఓపెన్ ప్లాట్లుగా చూపి తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్లు చేయించారని ఆరోపించారు. అటువంటి వ్యక్తులను గుర్తించి ఆయా రిజిస్ట్రేషన్ లను తక్షణమే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# సింగరేణిలో ఘనంగా 29 ఎన్టీఆర్ వర్ధంతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జనవరి18) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం కారేపల్లి బస్టాండ్ ఆవరణలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండు ఆవరణలో దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఇటీవల కాలంలో మృతి చెందిన పార్టీ నాయకులు కంచి రమేష్ కు నివాళులర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు.29 సంవత్సరాలు భౌతికంగా ఎన్టీఆర్ లేకపోయినా మరొక 100 సంవత్సరాలు గడిచినా ఎన్నటికీ తెలుగు ప్రజల గుండెల్లో ఉంటారన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు చెక్కుచెదరలేదని, ఎంతమంది ఎన్ని ఎత్తులు వేసినా పార్టీ బలంగానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు గంగారబోయిన శ్రీనివాసరావు, సింగరేణి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దుగ్గిన పూడి కొండలరావ,చిన్ని శ్రీనివాసరావు, మారబోయిన రాము,డొంకెన రవీందర్, ఎలగందుల మధు,నాగేశ్వరరావు, అచ్చయ్య, పోతు రాములు,కంచి గురుసాయి దుర్గా వరప్రసాద్ నాయుడు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 10 కె వాకింగ్ జయప్రదం చేయండి

(పది కిలోమీటర్ల పాదయాత్ర)

ఆశా వర్కర్ల కి ఇచ్చిన హామీల అమలుకై జనవరి 21 న 10 కే

పాదయాత్ర. ఎ.జె.రమేష్,సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి






**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఆశా వర్కర్ల కు ఫిక్స్ ఢ్ వేతనం,ఉద్యోగ భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జనవరి 21 న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాల్వంచ నుండి కలక్టరేట్ వరకు 10 కె పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్ తెలిపారు.కొత్తగూడెం లో సీఐటీయూ కార్యాలయం లో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు పూనెం ఝాన్సి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏ.జె.రమేష్ మాట్లాడుతూ సంవత్సరం క్రితం రాష్ట్రం లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు రాష్ట్ర వ్యాప్తంగా 36 రోజులు ఆశా వర్కర్లు సమ్మె చేశారని,ఆ సందర్భంలో అప్పటి రాష్ట్ర బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చారని, వీటిని ఆసరా చేసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానాలు చేశారన్నారు.ఈ వాగ్దానాలను ఏ ఒక్కటీ నేటి వరకు అమలు చేయలేదన్నారు.ఇచ్చిన హామీలను,వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సంవత్సర కాలం లో మూడు సార్లు చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించామని,బస్ జాతా రాష్ట్ర వ్యాప్తంగా తిరిగామని,దాదాపు ఎనిమిది సార్లు కలక్టరేట్ ధర్నాలను నిర్వహించామని అన్నారు.ఎప్పటికప్పుడు ఇచ్చిన హామీలను ఇస్తూ,దాట వేస్తున్నారని అన్నారు.ఈ హామీల అమలు కోసం ఈ నెల 21 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పది కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నామని,జిల్లాలో పాల్వంచ నుండి కలక్టరేట్ కార్యాలయం వరకు ఆశా వర్కర్లంతా పాదయాత్రలో పాల్గొంటున్నారన్నారు.ఈ పాదయాత్ర కి కూడా ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా పెద్ద ఎత్తున పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వి.అప్పారావు,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జిలకర పద్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచిపోవడం కాకుండా గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలను కట్టడమే మాకు భారమవుతున్నదని రేవంత్ రెడ్డి చెపుతున్నారని,రోజువారీ ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అనేక పథకాలను ప్రకటించడానికి డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి అని ప్రశ్నించారు.ఆరోగ్య వ్యవస్థకి మూల స్తంభాలుగా ఉన్న ఆశా వర్కర్ల ను విస్మరిస్తే ఆశా వర్కర్లు తగిన గుణాపాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ సభ లో సి ఐ టి యూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శి కె.సత్య,ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు రుక్మిణి,విజయలక్ష్మి,సుగుణ,ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల నగర్ స్థల లబ్ధిదారులకు న్యాయం జరగకపోతే వార్డు సభలను అడ్డుకోండి

ప్రభుత్వ స్థల లబ్ధిదారులకు డ్రా ఎందుకు ???

అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీయండి

స్థలం ఉన్న నిరుపేదలందరికీ రూ 5 లక్షలు మంజూరు చేయాలి

సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారి పేర్లు ప్రకటించబోతున్నారని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. వార్డు సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ముందుకు పోవడం హర్ష నియమి అయినప్పటికీ ప్రభుత్వమే స్థలం ఇచ్చిన వెన్నెల నగర్ ప్రభుత్వ స్థల లబ్ధిదారులను పట్టణంలోనే వీరు నిరుపేదలని తేల్చింది. అలాంటప్పుడు వారికి ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు ఇవ్వడానికి అభ్యంతరమేంటని , వారిని డ్రాలో ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం మంత్రులు ప్రజాప్రతినిధులు నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ప్రకటన హాస్యాస్పదంగా కనిపిస్తుందని కేవలం మాటల గారడితో కాలం వెళ్ళదీసేలా కనబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు సభలలో 75 గజాల, 100 గజాల నిరుపేదలకు డ్రా లేకుండా ఇవ్వాలని వార్డు సభలను అడ్డుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరి సమస్య పరిష్కారం కోసం వారే తిరుగుబాటు చేస్తే తప్ప పరిష్కరించేలా పాలకుల విధానాలు కనబడడం లేదని ఆయన అన్నారు. పట్టణంలో నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు అందకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముందు ఆందోళన కూడా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్

అయ్యన్నపాలెం సబ్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించిన భాస్కర్ నాయక్

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ వైద్యులకు సూచించారు. శనివారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమయంలో చిన్నారులకు వేస్తున్న టీకాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం చిన్నారులకు వేస్తున్న టీకాల రిజిస్ట్రేషన్, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలన్నారు. ఈ టీకాలు వేయించడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి రోగాలు కూడా వారికి దరిచేరవన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విధాల వ్యాధులకు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే అన్ని రక్త పరీక్షలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఓ బాలాజీ, సిహెచ్ఓ నాగభూషణం, మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజ, సూపర్వైజర్ బుజ్జమ్మ, ఏఎన్ఎం పుల్లమ్మ, ఆశా కార్యకర్తలు రుక్మిణి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పూసం వెంకటేశ్వర్లు, కుంజా సావిత్రి, సహకార సంఘం డైరెక్టర్ కారం నరసింహారావు, పేసా కమిటీ చైర్మన్ వర్స వీరభద్రం, మాజీ డైరెక్టర్ ఆంగోతు లక్ష్మణ్, తూర్పాక పొన్నమయ్య, బండి మాధవరావు, బానోత్ బాలు, కుంజా గోపాలరావు, కనితి పుల్లయ్య, ఇరుప భద్రయ్య, పొడియం రాఘవయ్య, ఆంబోతు కిషన్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, వగ్గెల పూజ



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు వగ్గెల పూజ, ఓణీల అలంకరణ మహొత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం వంక నెంబర్ గ్రామంలో మండల టిడిపి నాయకులు సున్నం శోభన్, సత్యవతి దంపతుల, కుమార్తె నిహారిక ఓణీల అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాటి వెంకటేశ్వర్లు, వగ్గెల పూజ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, బెండలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి నరుకుల్ల వాసు, మండల నాయకులు గాదె లింగయ్య, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోషం హనుమంతరావు, బానోత్ రాజు కుమార్, కాక లక్ష్మయ్య, శ్రీరాం రమేష్, రామకృష్ణ, నాగరాజు, మండల రిపోర్టర్లు ఎస్కే జాఫర్, కుంజా వెంకటేష్, మల్లిపెద్ది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న తెలంగాణ ఆటో,మోటార్ వర్కర్స్ జిల్లా మహాసభ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఆటో,మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చెయ్యాలని టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి [illegible] గోపాలరావు,తెలంగాణ ఆటో,మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాయల సిద్దు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంగా జరుగుతున్న తెలంగాణ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభల కరపత్రాలను ఆటో కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటో,మోటార్ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని,రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికులు కిరాయిలు లేక ఆటో అడ్డాలపై దీన స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మిక వర్గాన్ని వంచనకు గురిచేసాయన్నారు. 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలంగాణ మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పి మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారని,ఇది తెలంగాణలోని మహిళలకు ఒక వరమైందనీ,అదే పథకం ఆటో, క్యాబ్, జీప్,మ్యాజిక్ డ్రైవర్ల పాలిట శాపంగా మారిందన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడం వలన ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మోటర్ కార్మికులకు సంక్షేమ బోర్డు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని,ఆ హామీని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని, ఈ నేపథ్యంలో జరుగుతున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు నేలాల నవీన్, కత్తి సాయి, నేలాల సీతారాములు, నూకపోగు రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 19, జనవరి 2025

## ఫిబ్రవరి 6, 7 ,8 ,9 తేదీలలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు

### పోస్టర్ ఆవిష్కరించిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ శ్రీనివాస్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం బ్యాడ్మింటన్ క్లబ్ హనుమాన్ బస్తీలో గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ 10వ మాస్టర్స్ స్టేట్ లెవెల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ ఫిబ్రవరి 6, 7 ,8 ,9 తేదీలలో జరగనున్నాయి. దీనిలో భాగంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం బ్రోచర్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అట్టహాసంగా టోర్నమెంట్స్ నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని, టోర్నమెంట్స్ ఆర్గనైజర్స్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే సావిత్రి, ట్రెజరర్ కే రమేష్ ,ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాసపెల్లి రాజేంద్రప్రసాద్ , సాగర్ డిజిటల్ ప్రొప్రైటర్ శ్రీలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఈ.రాజకుమార్, ఎస్. శ్రీనివాస్, హుస్సేన్, సుధాకర్, అస్లం, కొత్తగూడెం బ్యాడ్మింటన్ క్లబ్ సీఈవో విక్రమ్ జయ సింహ పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్‌టీఆర్ వర్ధంతి




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్ )–** ఆంధ్రుల ఆరాధ్య నాయకులు, అన్నగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని శనివారం చర్లలో తెలుగుదేశం పార్టీ అధికార్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకులు, చింతకుంట రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో రామాంజనేయులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ దేశం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఎన్ టి ఆర్ కే దక్కుతుందన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించడం ద్వారా వారి ఆకలిని తీర్చిను ఘనత ఎన్టీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆయన అవలంబించిన విధానం కారణంగానే దేశంలో ప్రతి పేదవాడికి ఆహారం దొరుకుతూ ఆకలి కేకలు లేని దేశంగా వృద్ధి చెందిందన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు దీనిని దృష్టిలో పెట్టుకొని పార్టీని గ్రామస్థాయి నుండి పటిష్టపరిచి పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎడారి సత్యనారాయణ, నాయకులు ఎడ్ల సత్యనారాయణ, రంగు నరసింహమూర్తి, గాదె సుధాకర్, బేతా ప్రసాద్, బొంతు దొర, సందీప్, బావాజీ పాల్గొన్నారు.

## నిస్వార్థ కార్యకర్తలే కాంగ్రెస్‌కు బలం

### కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక..



**కరకగూడెం, సూర్య( మేజర్ న్యూస్)–** కరకగూడెం మండలంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు అభిమాన నేత పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం, రేగళ్ల, అనంతారం, తుమ్మలగూడెం, చోప్పాలా, గొల్లగూడెం, కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను నియమించారు.ఏకగ్రీవంగా ఎన్నుకొని గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించి పెద్దలందరి సమక్షంలో అధ్యక్షులలను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.నిస్వార్థ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం అన్నారు.కార్యకర్తల కష్టంతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మరొకసారి ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడిందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను అలాగే ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా అర్థమయ్యే విధంగా ప్రజలకు, గడపగడపకు తెలియజేయాలని సూచించారు.నూతనంగా నియమితులైన గ్రామ కమిటీ అధ్యక్షులు అందరూ వారిపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కి తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల నాయకులు పోలేబోయిన తిరుపతయ్య , మండల నాయకులు ఎర్ర సురేష్, దొంతు మల్లయ్య , సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి శక్తులైన కార్మికుల రైతులపై పాలక వర్గాల దాడిని ప్రతిఘటించండి!








### కార్మిక వర్గంతో పట్టణంలో భారీ ప్రదర్శన

**కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్)–** 8 గంటల పని దినం కార్మిక చట్టాల పరిరక్షణకు కార్మిక వర్గం సమరశీల ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కొత్తగూడెం క్లబలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి అనురాధ, ఐ కృష్ణల అధ్యక్షతన జరిగిన విలీన సభలో ఆమె మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటల పది దినంగా మార్చాలన్న లక్ష్యంతో ఇటీవల ఎల్‌ఎన్టి చైర్మన్ ఎస్ ఎన్ సుబ్రహ్మణ్యం వారానికి 90 గంటలు పనిచేయాలన్న సిఫార్సులను చేశాడని తెలిపారు. దేశంలో పెరుగుతున్న పాసిజం ప్రమాదం నేపథ్యంలో పార్లమెంటరీ రాజ్యాంగబద్ధ సంస్థల విధ్వంసం జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద బహుళ జాతి సంస్థలకు దేశ సమస్త వనరులను, శ్రామికుల శ్రమశక్తిని కారు చౌకగా దోచి పెట్టడానికి మన దేశ దళారి పాలకవర్గం విధానాలను రూపొందించి అమలు చేస్తుందని, ఆ క్రమంలో దేశ సంపద సృష్టికర్తలు ఉత్పాదక శక్తులైన కార్మికులు, రైతుల పై దళారి పాలకవర్గం దాడిని తీవ్రతరం చేసిందని పేర్కొన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కీలకమైన కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను ముందుకు తేవడం దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ద్వారా కంపెనీ వ్యవసాయంగా మార్చాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను ముందుకు తెచ్చిందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వ్యతిరేకించే శక్తులను సంస్థలను అణిచివేయడానికి మూడు నూతన నేర చట్టాలను రూపొందించి అమలుకు పూనుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థూలంగా రాజ్యాంగంపై దాడిని ఎక్కు పెట్టడం ద్వారా ఈ దేశ ప్రజల జీవించే హక్కు పై దాడిని ముమ్మరం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. 1978లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఏర్పడిందని కార్మిక క్షేత్రంలో ఇదో చారిత్రక పరిణామం అని తెలిపారు కార్మిక వర్గం వివిధ ట్రేడ్ యూనియన్ల కింద పాలకవర్గ పార్టీలతో జతకట్టడం లేదా రాజీమార్గంలో ప్రయాణిస్తూ కార్మిక పోరాటాలను వారి ప్రయోజనాలను బలహీనపరుస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ విధానాలతో విప్లవ కార్మిక సంఘమైన ఐఎఫ్‌టియు కార్మిక క్షేత్రంలో ఆవిర్భవించిందని వివరించారు.

### పట్టణంలో భారీ ప్రదర్శన

ఐక్యత సభ ప్రారంభానికి ముందు కొత్తగూడెం పట్టణంలో వందల సంఖ్యలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కొత్తగూడెం క్లబ్ లో ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ,సాదినేని సంస్థ జెండాను ఎగరవేశారు. డిఎఫ్‌టుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ ప్రవేశపెట్టిన అమరవీరుల సంతాప తీర్మానంతో సభ ప్రారంభమైంది. ఈ సభలో అంతర్జాతీయ పరిస్థితులు, కార్మిక వర్గం పై ప్రభావం అంశంపై ఐఎఫ్‌టియు జాతీయో ఉపాధ్యక్షులు బి ప్రదీప్, నేటి దేశ పరిస్థితులు, కార్మిక వర్గం అంశంపై ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, ఫాసిజం– కార్మిక వర్గం పై ప్రభావం అంశంపై ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్, కార్మిక వర్గం స్థితిగతులు– ఐఎఫ్‌టియు కర్తవ్యాలు అంశంపై జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ లు ప్రసంగించారు. రెండు సంస్థల ఐక్యత తీర్మానాన్ని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ప్రవేశపెట్టగా సభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు అనంతరం కొన్ని తీర్మానాలను సభ ఆమోదించడం జరిగింది. ఈ సభలో జె సీతారామయ్య, కొక్కు సారంగపాణి, ఎండి రాశుద్దిన్, పాల్గొన్నారు.

## తెలుగు జాతి ప్రతిష్టను నలుమూలల వ్యాప్తి చేసిన మహనీయుడు ఎన్టీఆర్






### మండల వ్యాప్తంగా స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

### వర్ధంతిని పురస్కరించుకుని కమ్మ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

### ఎన్టీఆర్ కు నివాళులర్పించిన అఖిలపక్ష పార్టీల నాయకులు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగు జాతి ఖ్యాతిని, ప్రతిష్టను, ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 29వ వర్ధంతిని శనివారం చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బెండలపాడు, రావికంపాడు, చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమ్మ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతిని పునస్కరించుకొని భారీ అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సినీ రంగంలో ప్రజలు మెచ్చిన పాత్రలు పోషించి అందరి మన్ననలను అందుకోవడమే కాకుండా జాతీయ పార్టీలు తెలుగు రాష్ట్రంపై చిన్నచూపు చూపడంతో పాటు తెలుగు ప్రజలను అణిచివేయడం జరిగిందని, దీనిని చూసి తట్టుకోలేకపోయినా ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రానికి ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి మొదటి ఎన్నికల్లోనే జాతీయ పార్టీలను ఓడించడం జరిగిందన్నారు. పార్టీ గెలుపు తర్వాత అనేక అనేక సంక్షేమం పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని అలాగే తెలుగు జాతి ఖ్యాతిని, ప్రతిష్టతను, ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసి మహనీయుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొదుమూరి సత్యనారాయణ, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు జి విజయలక్ష్మి, చిరుమామిళ్ల కిరణ్, నారపోగు రాంబాబు, అఖిలపక్ష నాయకులు కొనకండ్ల వెంకటరెడ్డి, ధారా బాబు, మేడా మోహన్ రావు, మాలోత్ బొజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, నరుకుల్ల వాసు, వరికూటి వెంకట్రావు, పెద్దిని వేణు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, ఐఎన్ టియూసి నాయకులు బాబా, హరిబాబు, చాపలమడుగు లక్ష్మణ్, రత్నాకర్, నాన్నక సంపత్, సూర నరేష్, కృష్ణ, పారుపల్లి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు

**పారదర్శకంగానే ఎంపిక జరుగుతుంది**

**ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది**

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండలంలో పర్యటించి ముందస్తుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చుట్టూ కాంపౌండ్ వాల్ అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో తాసిల్దార్ శకుంతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుమారు 19 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్, వికలాంగుల ఆర్థిక భరోసా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో రైతులకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, నిరుపేదలు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు అందజేస్తుందన్నారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి విడతలవారీగా ప్రభుత్వ పథకాలు అందజేస్తామని. క్షేత్రస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పారదర్శకంగా ఉంటుందని సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, మాజీ సర్పంచ్ గలిగె సమ్మక్క, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీనాథ్, భరత్ ముప్పారపు రాము, వీరభద్రా చారి, సత్యనారాయణ, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్**





**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని జగన్నాథపురంలో జరుగుతున్న కొత్త రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అకస్మాత్తుగా పరిశీలించిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు జగన్నాథపురంలో జరుగుతున్న కొత్త రేషన్ కార్డు సర్వేను కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ పరిశీలించారు. జగన్నాథపురం గ్రామపంచాయతీలో కొత్తగా 169 కుటుంబాలు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నాయని ఆ కుటుంబాలకు సర్వే నిర్వహిస్తున్న సెక్రటరీ ఇబ్రహీం తెలిపినట్లు ఆయన అన్నారు.ఈనెల 22వ తేదీన జరగబోయే గ్రామసభలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఆమోదించబడి 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు అందుతాయన్నారు. సర్వేలో పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం, సూపర్ వైజర్ సురేష్, ఎన్ఎస్‌యుఐ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం ఉన్నారు.

# దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**రూ 3.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు నేరుగా అందజేత**

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా గండుగులపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వంటషెడ్, కాంపౌండ్ వాల్, ఎంపీపీ ఎస్ పాఠశాలలో సిసి రోడ్డు, కాంపౌండ్ వాల్ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఏకలవ్య పాఠశాలలో నూతనంగా నిర్మించబోయే క్వార్టర్స్ పనులకు శంకుస్థాపన చేశారు. పట్వారిగూడెం,దమ్మపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అంకంపాలెం పంచాయతీ యర్రగుంపు, మందలపల్లి గ్రామాలలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పార్కలగండి పంచాయతీ కొత్తూరు, తొట్టిపంపు పంచాయతీ చ ల వ ం వ్ర గ ూ డ ె ం , మొండివర్రె ఎంపీపీ ఎస్ పాఠశాలలకు త్వరలో నిర్మించబోయే ప్రహరీగోడల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాచూరుపల్లి, తాటిసుబ్బన్నగూడెం గ్రామపంచాయతీలకు నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. రాచూరుపల్లి పంచాయతీభవనానికి స్థలాన్ని దానంగా అందించిన కక్కిరాల రత్నాకర్ ని ప్రత్యేకంగా అభినందించారు.కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో పలు గ్రామాలలో నూతనంగా నిర్మించిన కల్వర్టులను ప్రారంభించారు. నాగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డు ఇవ్వాలి

**కార్డుల్లో కోతలు విధించడం సరికాదు బానోత్ మధు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని గిరిజన సంఘం నాయకులు బానోత్ మధు ప్రభుత్వాన్ని కోరారు.ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటి హామీ ఇచ్చిందని,అందులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుంచి అభ్యర్థనలు స్వీకరించిందని, ప్రజా పాలన దరఖాస్తులో కొత్త రేషన్ కార్డు కొరకు నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించిన అధికారులు అర్హతలు ఉన్న పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని మధు తెలిపారు. గత పది సంవత్సర కాలం నుంచి లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డుల కొరకు ఆశతో ఎదురు చూస్తున్నారని,ప్రభుత్వం పంపిన జాబితాలో అసలైన లబ్ధిదారుల పేర్లు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఏ ప్రాతిపదికన మంజూరు చేసారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. జాబితా లో తమ పేర్లు లేని అర్హత ఉన్న లబ్ధిదారులకు నిరాశ మిగిలిందన్నారు. మండల ఎంపీడీఓ లకు దరఖాస్తు చేసుకున్నా అర్హత ఉన్న లబ్దిదారులకు రేషన్ కార్డులు ఎందుకు రాలేదో ప్రభుత్వ అధికారులు ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు

**క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి**

**జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు వన్నె తేవాలి**

**కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు**




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ పట్టణ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో నిర్వహించిన కోకో ,కబ్బాడి , ఆటలలో గెలుపు పొందిన విజేతలకు, జట్లకు ఎమ్మెల్యే కూనంనేని బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ కాలేజీకి ప్రహరీ గోడ ఇతర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు . జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్ లెక్చరర్స్ సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ కె సాబీర్ పాషా ,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు మన్నెం వెంకటేశ్వరరావు, విజయ్, ముత్యాల కిరణ్ కుమార్,వై.ఎస్. గిరి, యాకయ్య, ఆదినారాయణ , రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ స్పేర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ప్రణీత్

**అభినందించిన ఎమ్మెల్యే జారే**



**ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** సైన్స్ స్పేర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించి నేషనల్ పోటీలకు వెలుతున్న జగన్నాథపురం వాసి ఇనుకుర్తి రాము, యాసిన్ జహా తనయుడు ప్రణిత్ ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం అభినందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రణిత్ నేషనల్ స్థాయి పోటీల్లో గెలుపొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. త్వరలో నియోజకవర్గం లో 2 ఎకరాల స్థలంలో రైతులకు ప్రణీత్ తో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తానని ప్రణీత్ సిద్దంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదీర్, బాల అప్పారావు, గుంట్రు సాయి, సురభి రాజేష్, గిరి, షెషగిరి, రవి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# దేవాలయం అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలి

**–మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేవాలయం అభివృద్ధి కి నూతన పాలకవర్గం కృషి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సూచించారు.మండల కేంద్రంలో రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐఎన్టీయుసీ జెండా ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకవర్గం చైర్మన్ గా కనమర్లపూడి రమేష్,సభ్యులు గా అనంతు సత్యనారాయణ. కొండబాల రాంబాబు, కైలాసపు కోటేశ్వరీ, సీతారాములు,పి.సత్యం లు ప్రమాణా స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ భూముల పరిరక్షణ కు పాటుపడుతున్నారని అన్నారు. దేవాలయం అభివృద్ధి లో పాలకవర్గం బాగస్వామ్యం కావాలని సూచించారు. దేవాలయం కు భూములు ద్వారా ఇతరత్ల ద్వారా వచ్చే ఆదాయము పెంపొందించి దేవాలయమును మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఈవో శ్రీకాంత్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మాజీ చైర్మన్ మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపుడి నవీన్, నాయకులు రెడ్డి మల్ల బాబు రెడ్డి,జేరిపోతుల అంజని,బచ్చలకూరి నాగరాజు,భోయిన వేణు కడియాల నరేష్,గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు మామిడి సుభద్ర,గరిడేపల్లి రామారావు,సీతారామమ్మ, జెర్రిపోతుల సత్యనారాయణ,మార్తి కోటి, వద్దే జగన్ తదితరులు పాల్గొన్నారు.





# నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ.....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**–ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ**

**–అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు**

**–నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పిం చాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగు తుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంచంలోనే సజీవదహనమైన వృద్ధుడు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధి లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన బత్తిని వెంకులు (75) అనే వృద్ధుడు తను పడుకున్న మంచ ంలోనే మంటలకు ఆహుతైయ్యాడు.శనివారం తన కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లారు.ఇంట్లో ఒంటిరిగా ఉన్న వెంకులు...తనకు చుట్ట తాగే అలవాటు ఉండటంతో చుట్ట ను తాగిన తరువాత ఆర్పినట్లుగా భావించి మంచం పైనే పెట్టుకుని ఉండటం వలన మంటలు వ్యాపించి ఉంటాయని.. శరీరం సహకరించక మంచం పై నుంచి లేచే స్థితిలో వలన మంటలలో సజీవ దహనమైనట్లు భావిస్తున్నారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు,బంధువులు, మృతదేహం ను సందర్శించి బోరున విలపించారు.గ్రామస్తులు పలువురు ఘటనా స్థలం ను సందర్శించారు. మృతుడు కు ఇరువురు కుమారులు,కుమార్తె ఉన్నారు.

## సర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**– ముఖ్యఅతిథి కూరపాటి వెంకటేశ్వర్లు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





మూడవ పట్టణంహర్కార బావి సెంటర్ నందు సర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ముఖ్యఅతిథిగా కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని సర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గుత్త సీతయ్య , మాజి మున్సిపల్ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు , కందిబండ నరసింహారావు , బాతురాజు కనకయ్య , ఎస్ వి రమణ , సోమిశెట్టి వేంకటేశ్వర్లు , పులకల వీరయ్య , పులకల వెంకన్న , సన్నె అనిల్ , మల్లికార్జున్ , ఆలస్యం రంగయ్య , పెనుగొండ హర్ష , వాడే పల్లి బిక్షపతి , కొమ్మెజు శ్రీనివాసరావు , గండమళ్ళ సుధాకర్ , రత్న చారి , డాక్టర్ చిన్ని , యాకయ్య , వీరి తదితరులు పాల్గొన్నారు .

## ఏదులాపురం కొత్త మున్సిపాలిటీగా ప్రభుత్వ రాజముద్ర పట్ల ఆనందోత్సవ సంబరాలు

**ఖమ్మం సూర్య రూరల్ న్యూస్**



ఏదులపురం కొత్త మున్సిపాలిటీగా ప్రకటిస్తూ ప్రభుత్వం రాజ పత్రాన్ని విడదల చేయడం పట్ల హర్షిస్తూ వరంగల్ క్రాస్ రోడ్ సెంటర్ లో సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలుబాణ సంచాలు కాల్చి కేక్ కటింగ్ చేసుకుని సంబురాలుకార్యక్రమంలో పాల్గొన్న మద్దినేని బేబి స్వర్ణ కుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, హరినాథ్ బాబు ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన

**– చైర్మన్ కనుమర్లపూడి రమేష్...పాలకవర్గ సభ్యులు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా కనుమలపూడి రమేష్ ను ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి. శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రమాణ స్వీకారంచేసిన కనుమర్ల పూడి రమేష్ ను సన్మానించిన నేలకొండపల్లి ఆర్యవైశ్యులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు,మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం,వర్తక సంఘ మాజీ అధ్యక్షులు యత్రా నాగేశ్వరరావు,వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ తెల్లాకుల అశోక్,అయ్యప్ప శ్రీను కనుమలపూడి బద్రీనాథ్ తదితరులు ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు.

## సాగుకు అనుకూలంగా లేని భూముల పై సర్వే

**–కూసుమంచి ఏడీఏ బీ.సరిత**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించేందుకు సర్వే చేపట్టినట్లు కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత పేర్కొన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం, కట్టుకాచారం లో శనివారం పర్యటించారు.సాగుకు అనుకూలంగా లేని గుట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు కు యోగ్యం లేని భూములను గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టినట్లు తెలిపారు.రెవిన్యూ, వ్యవసాయ శాఖ జాయింట్ గా సర్వే ప్రారంభించామని పేర్కొన్నారు.ఈ నెల 16 నుంచి సర్వే శర వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. సాగుకు అనుకూలంగా లేని భూముల కు రైతు భరోసా ఇచ్చేది లేదని అన్నారు. సాగుకు అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే పథకం వర్తిస్తుందని అన్నారు.గ్రామ స్థాయిలో కస్టర్ వారిగా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ వ్యక్తంగా భూములను గుర్తించిన అనంతరం తాసిల్దారులు ఏవోలు కలిసి చర్చించి పూర్తిస్థాయి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో ఫిర్యాదు చేసుకోవద్దు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం రాధా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ బి రవి, ఏ ఈ ఓ లు అరవింద్,శిరీష, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.